సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 10 జనవరి 2025 12 పేజీలు

## ఆఖరు మజిలీ

# కడు దయనీయం

## - స్మశాన వాటిక లేక రోడ్డు ప్రక్కనే అంత్యక్రియలు

## - స్నానాలకు ట్యాంకరు నీరే దిక్కు



**సూర్య జగిత్యాల**

అయిన వారు ఆయుస్సు తీరి మరణిస్తే ఆ బాధను దిగమింగుకుంటూ వారిని కడసారి సాగనంపుదామనుకుంటే అధికారుల నిర్లక్ష్యం, పాలకుల వైఫల్యం వెరసి వసతుల లేమి రూపంలో మృతుల కుటుంబాలను వెక్కిరిస్తున్నాయి. మృతుల నివాసం నుండి వైకుంఠ దామానికి వెళ్ళడానికి వైకుంఠ రథానికి కూడా దారి లేని పరిస్థితులు ఇంకా కొనసాగుతున్నాయి. స్మశాన వాటిక లేక రోడ్డును ఆనుకొని ఉన్న కొద్దిపాటి స్థలంలోనే అంత్యక్రియలు చేసే దయా నీయ దుస్థితి ఎక్కడో మారుమూల గ్రామంలో కాదు పాలకులు దినదినాభివృద్ధి చేస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఆర్ నగర్ లో నెలకొంది. జగిత్యాల రూరల్ మండలం నుండి మున్సిపాలిటీలోకి టి ఆర్ నగర్ ను గత మున్సిపల్ ఎన్నికలకు పూర్వం విలీనం చేశారు. మున్సిపల్ లో విలీనం (మిగతా 2లో)



### ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యంవల్ల

## లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారం

- బిల్లులు చెల్లించకుండా ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందకుండా చేస్తున్నారు
- తక్షణమే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలి
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యంవల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అయ్యిందని... ఆసుపత్రులలో బిల్లులు చెల్లించకుండా ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందకుండా చేస్తున్నారని.. తక్షణమే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖను గురువారం రాశారు. ఈ లేఖలో మంత్రి ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకపోవడాన్ని తప్పుపట్టినారు. విద్య, వైద్యం విషయంలో కాంగ్రెస్ తీరు కోట్లాది మంది ప్రజలను (మిగతా 2లో)

## వసతి గృహాల్లో శుభ్రత, నాణ్యత పాటించాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో శుభ్రత పాటించాలని, నాణ్యమైన సరుకులు వినియోగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. ఎవరైనా నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్ నిర్వహణపై (మిగతా 2లో)

### కేజీబీవీ పాఠశాలల్లో ఐఐటి,

## జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్

### - ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**

కేజీబీవీ పాఠశాలల్లో ఐఐటి, జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ అందించడం జరుగుతుందని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కెజిబివి) లలో ఐఐటి, జేఈఈ, నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండలకేంద్రం లోని స్థానిక కెజిబివిలో విద్యార్థినులకు ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమర్ ఝా కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం చందుర్తి, లోని పాఠశాలలో స్టోర్ రూం, వంటగదిలను, భోజనశాలను వారిద్దరు కలిసి పరిశీలించారు. నిత్యవసరాలను, బియ్యం, కూరగాయలను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. టాయిలెట్స్ నిర్మాణం చేపడతామని విప్ పేర్కొన్నారు. విద్యార్థులను ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రాజన్న సిరిసిల్ల (మిగతా 2లో)




SOW & REAP AGRO PVT LTD

# ప్రకటన

KOSHER CLIMATE

10th జనవరి 2025

సోవ్ & రీప్ అగ్రో ప్రైవేట్ లిమిటెడ్ వారు కోషర్ క్లైమేట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో కార్బన్ ప్రాజెక్టును నెలకొల్పనున్నారు. ఈ కార్యక్రమము, గోల్డ్ స్టాండర్డ్ ప్రమాణాలను అనుసరించి, "వరి ఉత్పత్తి వల్లన అవ్వే వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి మెరుగైన నీటి పారుదల పద్ధతి 002" శీర్షిక పేరుతో కార్బన్ ప్రాజెక్టుగా నమోదు చేయనుంది. సాంప్రదాయ వరి-సాగు పద్ధతిలో నిరంతర నీటిపారుదలకి బదులుగా ప్రత్యామ్నాయ తడి-పొడి (AWD) విధానంతో మెరుగైన నీటి వినియోగం, మరియు కర్బన ఆధారిత GHG-మీథేన్ (CH4) ఉద్గారాలను తగ్గించడం, నెల సారం పెంపొందించడం ఈ ప్రాజెక్టు యొక్క ప్రధాన లక్ష్యం. ఈ ప్రాజెక్టు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (SDGs) చేరుకొనుటలో తోడుపడటమేకాక పలువిధానాలలో రైతు జీవనోపాధిని మెరుగుపరుచుటలో కూడా తోడుపడుతుంది. గోల్డ్ స్టాండర్డ్ (GOLD STANDARD, Switzerland) ప్రమాణాలను అనుసరించి, గ్రీన్ హౌస్ వాయు (GHG) ఉద్ధగారాలను అదుపుచేయు ప్రాజెక్టుల ధృవీకరణ ప్రక్రియలో భాగంగా ఈ ప్రాజెక్టు నిర్వహణలో ముఖ్యభాగస్వాములైన రైతుసోదరుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలను తెలుసుకొనతలచి **తేదీ: 10/02/2025 సమయం: 11:00 hrs వేదిక: పొత్తూరు రైతు వేదిక. చిరునామా: పొత్తూరు గ్రామం, ఎల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, 572472.** వద్ద ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం (పబ్లిక్ మీటింగ్) నిర్వహించనున్నారు. కావున ఈ ప్రాజెక్టులో భాగస్వాములైన రైతు సోదరులకు మరియు ఇతర ప్రజానీకానికి ఇదే మా సాధరపూర్వక ఆహ్వానం. ఈ కార్యక్రమంపై మరిన్ని వివరాలకై దయచేసి దిగువ పేర్కొనబడిన మా ప్రతినిధిని సంప్రదించగలరు. ఈ సమావేశానికి మరియే ఇతర కారణాల వలన హాజరు కాలేని వారు ఈ క్రింద తెలుపబడిన ఈ-మెయిల్/ ఫో.నం. ద్వారా కూడా మీ అభిప్రాయాలను తెలుపగలరు.

**సంప్రదించు వివరములు:**

పేరు : శ్రీ. ఎన్. మురళీధర్
సంస్థ పేరు: సోవ్ & రీప్ అగ్రో ప్రై. లి.
ఫో. నం. : +919866204353
ఈ-మెయిల్: murali@sowandreap.in
www.sowandreap.in

# కేజీబీవీ పాఠశాలల్లో ఐఐటి, జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్

(మొదటి పేజి తరువాయి)

జిల్లా లోని 13 కెజిబివి లలో అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఐఐటి, జేఈఈ ,నీట్, యూజి ఫౌండేషన్ కోర్సులను ఆన్లైన్ కోచింగ్ , లైవ్ క్లాసెస్ చెప్పి, విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి అవకాశం, వారంతరాల్లో టెస్టులు నిర్వహిస్తారని వివరించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేజీబీవి లలో ఆన్లైన్ క్లాసులు ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. డిల్లీ, హైద్రాబాద్, రాజస్థాన్, కోట లలో ఇచ్చే కోచింగ్ అన్ అకాడమీ సౌజన్యంతో ముందుకు పోతున్నారనీ తెలిపారు. కోచింగ్ని సద్వినియోగం చేసుకొని ఐఐటి, జేఈఈనీట్ లలో సీట్లు సాధించాలనీ ఆకాంక్షించారు.ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే విద్యార్థులందరికీ ఒకే రకమైన నాణ్యమైన రుచికరమైన పౌష్టిక ఆహారం అందించడానికి ఒకే మెను తయారుచేసి అందిస్తున్నామని వివరించారు. ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని పిలుపు ఇచ్చారు.ప్రభుత్వం నాణ్యమైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టినాయని తెలిపారు. శిక్షణ తరగతులు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. 10వ తరగతిలో 10/10 జి.పి.ఏ సాధిస్తే స్వయానా వచ్చి సన్మానం చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ సహాయంతో...జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో.. ఐఐటి, జేఈఈ,నీట్ యు.జి. ఫౌండేషన్ కోర్సులను జిల్లాలోని కేజీబీవీపీలలో అందించడం జరుగుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలు, కళాశాల ల్లో ఇచ్చే కోచింగ్ ప్రభుత్వ సహాయంతో కేజీబీవి లో అందిస్తున్నామని వివరించారు. తాను మధ్యతరగతి కుటుంబం నుండి ఈ స్థాయికి వచ్చానని చెప్పారు.ఈ కోర్సుల వలన మధ్యతరగతి కుటుంబాలలోని విద్యార్థులకు ప్రవేట్ పాఠశాలలో కోచింగ్ సెంటర్లలో లభించే కోచింగ్ కేజీబీవీ లలో లభిస్తుందని, వారు అనుకున్న లక్ష్యాలు చేరుకునే మంచి అవకాశం ఉందని తెలిపారు. దేశంలోనే ఉత్తమ సంస్థల్లో అందించే కోచింగ్ ను ఇక్కడ అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, రుద్రంగి, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు చేలకల తిరుపతి, రోండి రాజు, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నాయకులు పులి సత్యం, నాగం కుమార్, గొట్టె ప్రభాకర్, రామస్వామి, మర్రి కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యంవల్ల

# లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారం

(మొదటి పేజి తరువాయి)

తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోంది.'ఆరోగ్యశ్రీ', ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ తీరు 'నోటితో పొగిడి నొసటితో వెక్కిరించినట్లుంది.ఒకవైపు 'ఆరోగ్యశ్రీ' పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు, ఆరోగ్య సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించారు.కానీ అసలు బిల్లులే చెల్లించకు ండా, ఆరోగ్యశ్రీ సేవలే ప్రజలకు అందకుండా చేస్తుండటం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు.మీ ఏడాది పాలనా నిర్వాకంవల్ల రూ.వెయ్యి కోట్లకుపైగా ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకుపోయాయి.మీ చేతగానితనం, నిర్లక్ష్యం ఫలితంగా ఆరోగ్యశ్రీ సేవలందక పేదలు అల్లాడుతున్నారు అని అన్నారు.ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని కూడా మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారు.గత బీఆర్ఎస్ తోపాటు మీ ప్రభుత్వ నిర్వాకంవల్ల రూ.7వేల కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి.ఫీజు రీయంబర్స్ మెంట్ అందక కాలేజీ యాజమాన్యాలు మూతపడే దుస్థితి ఏర్పడింది అని అన్నారుఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వబోమని కాలేజీ యాజమాన్యాలు తెగేసి చెబుతుంటే ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు.సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని టోకెన్లు జారీ చేసి నెలలు గడిచినా చెల్లింపులు చేయకపోవడం దుర్మార్గం అని అన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వన్టైం సెటిల్మెంట్ పద్ధతిలో క్లియర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం సిగ్గు చేటు..అవేమైనా బ్యాంకు లోన్లా? వడ్డీలతో కలిపి బకాయిలు పెరిగిపోతే వన్ టైం సెటిల్ మెంట్ చేసుకోవడానికి? ..ఇవ్వాల్సిన సొమ్మును సకాలంలో చెల్లించకపోవడమే కాకుండా... ఓటీఎస్ పేరుతో కోత విధిస్తామని చెప్పడం దుర్మార్గం అని అన్నారు .పేదలకు విద్య, వైద్యం అందించే విషయంలో మీరు చేతులెత్తేయడం దారుణం...2 లక్షల 75 వేల కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్ నుండి రూ.8 వేల కోట్లు చెల్లించి లక్షలాది మంది రోగులను, విద్యార్థులను ఆదుకోలేరా? అని ప్రశ్నించారు. వి దేశీ పర్యటనలు, ఢిల్లీ పర్యటనలు, మూసీ పునరుజ్జీవం, ఫోర్త్ సిటీ పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్న మీకు రూ.8 వేల కోట్లు చెల్లించేందుకు మనసు రావడం లేదా?..పేదల ప్రాణాలంటే మీకెంత చులకన ఉందో, విద్యార్థుల భవిష్యత్తుపట్ల మీకెంత చిన్నచూపు తేటతెల్లమవుతోంది అని అన్నారు.తక్షణమే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలి.లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల, పేదలతో కలిసి ఉద్యమిస్తాం అని హెచ్చరించారు. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని అన్నారు.

## తేజస్ జూనియర్ కాలేజిలో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కొత్తపల్లిలోని తేజస్ జూనియర్ కాలేజిలో ANTI NARCOTICS BUREAU వారు గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఉపేందర్ DSP TGANB KNR INCHARGE విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన జరిగే నష్టాలను, మత్తు పదార్థాల నియంత్రణ లో యువత పాత్రను, యువత మత్తు పదార్థాలను అలవాటు చేసు కోవద్దని మంచిగ చదువు కొని బంగారు భవిష్యత్తు ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు అయితే భవిష్యత్తు నష్టపోతారని, మత్తు పదార్థాలు వాడిన సరఫరా జరిగిన ANTI NARCOTICS BUREAU కు సమాచారం ఇవ్వాలని చెప్పడం జరిగింది . ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి DSP TGANB KNR INCHARGE ఉపేందర్ తో పాటు, పుల్లయ్య CI.TG ANB, కృష్ణ మూర్తి CI.TG ANB, తేజస్ జూనియర్ కాలేజి ఛైర్మన్ సిహెచ్ సతీష్ రావు, కళాశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల సిబ్బంది పాల్గొనటం జరిగింది.





## కాకతీయ కెనాల్ నుండి కల్వల ప్రాజెక్ట్ కు నీటి విడుదల

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం సరిహద్దులో కల్వల ప్రాజెక్ట్ ఆయకట్టుకు సాగు నీరందించేందుకు హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఎస్సారెస్పీ కాకతీయ కాలువ నుండి కల్వల ప్రాజెక్ట్ కు నీటిని విడుదల చేశారు. దీంతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కష్టాలు తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుగా ఉంటుందని, కల్వల ప్రాజెక్టు నుండి సుమారు 2500 ఎకరాల సాగు భూమిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య యాదవ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్ పర్యటించారు. కాగా ఎస్కేప్ నుంచి వచ్చే ఎస్సారెస్పీ నీటిని గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి ఎక్కువగా లేపడంతో కేశవపట్నం చెరువుకు గండి పడింది. దీంతో అధికారులు గురువారం మొత్తం నీటిని బంద్ చేశారు. మళ్ళీ ప్రణవ్ అధికారులతో మాట్లాడి ఎస్కేప్ ఓపెన్ చేపించి నీటిని కిందికి వదలడం జరిగింది. వీణవంక వాగు పారి రెండు రోజులలో కింద ఉన్న పోతిరెడ్డిపల్లి చెక్ డ్యామ్ నిండాలని అధికారులకు ఆదేశించడంతో వీణవంక వాగు పరివాహక పరిధి రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆఖరు మజిలీ కడు దయానీయం

(మొదటి పేజి తరువాయి)

అయితే అయ్యింది కానీ ఇక్కడి కనీస వసతులను పాలకులు విస్మరించారు. ఈ క్రమంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం పరిపాటిగా మారింది. ఈ వార్డులో ఎవరైనా మరణిస్తే ఇక వారి బంధువుల పాట్లు చెప్పనలవి కావు. వార్డుకు వైకుంఠ దామం లేకపోవడంతో ఎస్సారెస్పీ కేనాల్ రోడ్డు పక్కన కొద్ది పాటి ఇరుకైన స్థలంలో అంత్యక్రియలు నిర్వహించాలి. ఒకవేళ వార్డు పరిధిలో ఒకే రోజు ఇద్దరు, ముగ్గురు మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించడానికి పోటీ పడాల్సిందే. అంత్యక్రియల తర్వాత స్నానాలు చేయడానికి వాటర్ ట్యాంకర్ తెప్పించాలి. అదికూడా రోడ్డుపై నిలిపి ఉంచుతారు. మృతుల బంధువుల్లో ముఖ్యంగా మహిళలు రోడ్డుపైనే ట్యాంకర్ నీటితో స్నానాలు చేసే దుస్థితి టిఆర్ నగర్ లో ఇంకా కొనసాగుతుంది. జగిత్యాల జిల్లా కేంద్రంలోనే ఇంత దారుణమైన సమస్యలు అధికారుల కంట పడలేదంటే విడ్డూరంగా ఉందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి మృతుల ఆఖరు మజిలీ కి అవాంతరాలు లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## వసతి గృహాల్లో శుభ్రత, నాణ్యత పాటించాలి

(మొదటి పేజి తరువాయి)

వసతి గృహాల ప్రత్యేక అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, వార్డెన్లకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరుకుల సరఫరాదారు నుండి ఏ రోజుకు కావలసిన సరుకులను ఆ రోజు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నిలువ ఉండేలా ఎక్కువ సరుకులను సరఫరా చేస్తే నిబంధనల ప్రకారం చర్య తీసుకుంటామన్నారు. వంట పాత్రలను, వంట గదిని శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆర్వో వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. డైనింగ్ టేబుల్ శుభ్రంగా ఉండాలని, తాగునీటిని మిషన్ భగీరథ విభాగం వారితో పరీక్ష చేయించాలని ఆదేశించారు. అవసరానికి మించి కూరగాయలు పాలు వంటివి తీసుకోరాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని నిలువ చేయరాదని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కామన్ డైట్ మెనూలో పేర్కొన్న విధంగానే అల్పాహారం, భోజనం అందజేయాలన్నారు. మెనూ అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వసతి గృహాలను ప్రత్యేక అధికారులు నిత్యం క్షేత్రస్థాయి సందర్శన చేయాలన్నారు. ఎంఈఓ లు కూడా హాస్టల్లో భోజనాల తయారు తీరును పరిశీలించాలన్నారు. నూతన కామన్ మెనూ అమలు కోసం ఇంకా ఏమైనా వంట పాత్రలు వంటివి కావాలంటే అందిస్తామని తెలిపారు. హాస్టల్లో ఏవైనా మరమ్మత్తులు ఉంటే పూర్తి చేయిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రారంభించబడిన హయ్యర్ డిప్లొమా ఇన్ కోపరేటివ్ మేనేజ్మెంట్

**- వివరాలు వెల్లడించిన కోర్స్ డైరెక్టర్ డాక్టర్ యస్.ఎల్. ఎన్ టి. శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా హయ్యర్ డిప్లొమా ఇన్ కోపరేటివ్ మేనేజ్మెంట్ కార్యక్రమానికి ఎన్సీసీటీ ఆమోదంతో భారత ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఐసిఎం ద్వారా తెలంగాణ రాష్ట్రము లో ప్రవేశపెట్టిన సందర్భంగా ఈ తొమ్మిది నెలల హైయర్ డిప్లమాను కోపరేటివ్ మేనేజ్మెంట్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రార్ అఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ శ్రీ ఉదయ్ కుమార్ ఐఏఎస్ ప్రారంభ తరగతిలోకి దీప ప్రజ్వలన చేసి గురువారం శుభారంభం చేసినారు.రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ వారి ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల సంఘ సిబ్బందిలో అవగాహన,నైపుణ్యత పెరిగి సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడతాయని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.మొదటిసారిగా తెలుగు తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఐసిఎం డైరెక్టర్ డాక్టర్ గణేషన్ని ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ ని అభినందించారు.ఈ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 9నెలలు వ్యవది కలిగిన ఈ కార్యక్రమం రెండు సెమిస్టర్స్ లో పూర్తి చేయడం జరుగుతుందని,ఈ రెండు సెమిస్టర్స్ లో 14సబ్జెక్ట్స్ మీద హాజరు అవుతున్న అభ్యరులకి తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి సెమిస్టర్ లోనూ ఎగ్జామినేషను నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న అభ్యర్థులు ప్రత్యేక అంశం పై ప్రాజెక్ట్ రిపోర్టుని,ఫీల్డ్ అబ్జర్వేషన్ రిపోర్టును కూడా తయారు చేయవలసి ఉంటుందని డాక్టర్ శ్రీనివాస్ తెలియజేసినారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





## మన ప్రాణాలు ఎంత ముఖ్యమో ఎదుటివారి ప్రాణాలు అంతే ముఖ్యం

**- రవాణా శాఖ అధికారి లక్ష్మన్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్లా జిల్లా రోడ్డు రవాణా సంస్థ సిరిసిల్ల బస్సు డిపోలో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో రవాణా శాఖ,బస్సు డ్రైవర్స్,మెకానిక్స్,సిబ్బంది సుమారు వంద మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్స్‌కి డ్రైవింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డుపై ఎంత బాధ్యతగా వాహనాన్ని నడుపాలో డ్రైవర్స్ కి వివరించారు.రవాణా శాఖ అధికారి లక్ష్మన్ మాట్లాడుతూ డ్రైవింగ్‌లో ఉన్న మన ప్రాణాలు ఎంతముఖ్యమో మన ముందు వెళు




న్న,ఎదురుగా వస్తున్న వాహన దారుల ప్రాణాలు అంతే ముఖ్యమని,ప్రమాదాలు జరుగకుండా వాహనాన్ని నడుపాలని సూచించారు. మద్యం, అధిక స్పీడ్, ఓవర్టెక్ తీసుకునే సమయములో ఎలా డ్రైవింగ్ చేయాలో తెలిపారు.డిపో మేనేజర్ మాట్లాడుతూ డిపో మైంటెనెన్స్ వాహన కండిషన్, డ్రైవర్స్ హెల్త్ చెకప్ ఎన్నిరోజులకు తీసుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమములో సీనియర్ డ్రైవర్స్ వాహనాన్ని నడిపే సమయములో వారి అనుభవాలను తెలిపారు.ఎక్కువగా టూవీలర్ వాహనదారులతోనే ఇబ్బంది ఉంటుందని బస్సు డ్రైవర్లు తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా రవాణాశాఖ అధికారి వి.లక్ష్మన్, మోటారు వాహనాల తనిఖీ అధికారి జి.వంశీధర్, సహాయక మోటారు వాహన అధికారి పృద్విరాజ్ వర్మ,బస్సు డిపో మేనేజర్ ప్రకాష్ రావు,రవాణా కానిస్టేబుల్ ప్రశాంత్,హోమ్ గార్డ్ ఎల్లేష్, డిపో సిబ్బంది, డ్రైవర్స్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ నీరు మళ్లింపుకు మార్గం సుగమం

**- గుడి చెరువు, మూల వాగులో కలవకుండా ప్రణాళికలు - ప్రభుత్వ విప్ ఆది కృషితో నెరవేరనున్న చిరకాల స్వప్నం**

**సూర్య వేములవాడ: 3**

వేములవాడ పట్టణంలోని గుడి చెరువు, మూల వాగులోకి మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు.గతంలో మూలవాగులోకి, గుడి చెరువులోకి మీరు కలవకుండా చేస్తానని ఇచ్చిన హామీ మేరకు వేములవాడ పట్టణంలోని బెద జంగాల కాలనీ నుండి కట్టు కాలువ మీదిగా న్యూ అర్బన్ కాలని వరకు 2 కోట్ల 30 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఇప్పటికే 2 కోట్ల 90 లక్షలతో న్యూ అర్బన్ కాలనీ నుండి గుడి చెరువులోకి మురుగునీరు కలవకుండా జగిత్యాల బస్టాండు వరకు డ్రైనేజీ నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. అలాగే 3 కోట్ల 80 మూల వాగులోకి మురికి నీరు కలవకుండా డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. ప్రభుత్వ విప్, వేమలవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో 9 కోట్లతో గుడి చెరువు, మూల వాగు డ్రైనేజీ మళ్లింపు పనులు చురుకుగా సాగుతున్నాయి. డ్రైనేజీ నీటి మళ్లింపుతో మూల వాగు గుడి చెరువులో స్వచ్ఛమైన నీరు నిల్వ ఉండే అవకాశం ఉంది. త్వరలోనే మూలవాగు డ్రైనేజీ నీటి మళ్లింపుకు కూడా శుభం కార్డు పడనుంది. ఆది శ్రీనివాస్ కృషితో పట్టణ ప్రజల, భక్తుల చిరకాల స్వప్నం నెరవేరనుంది.

## ఆక్రమించిన భూములను ప్రభుత్వానికి అప్పగించాలి

**- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వాళ్లంతా స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగిస్తుంటే దీనిని ఓర్వలేక ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ నాయకులపై తప్పుడు వార్తలు రాయిస్తున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆరోపించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎల్లే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎస్పీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములను ఆక్రమిం



చిన వారు స్వచ్ఛందంగా వచ్చి ప్రభుత్వానికి భూములను అప్పగిస్తున్నారని, ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వెంటనే భూములను ప్రభుత్వానికి అప్పగించాలని లేకపోతే జైలు పాలు అవడం ఖాయమని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు ప్రభుత్వానికి ఇప్పిస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు కాంగ్రెస్ నాయకులపై తప్పుడు వార్తలు రాయిస్తూ మేమే భూములను ఆక్రమించామని వార్తలు రాయించడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను ఆక్రమించారో వారంతా అప్పగించాలని లేకపోతే జైలుకెళ్లడం ఖాయమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకులూరి బాలరాజు, భీమవరం శ్రీనివాస్, దుబాల వెంకటేశం, అల్లే బాలరాజు, స్వర్గం రాజు, మార్గం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కళాశాలలో
## ఇంటర్ బోర్డు పర్యవేక్షణ అధికారి తనిఖీ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం తెలంగాణ ఇంటర్ బోర్డ్ పర్యవేక్షణ అధికారి కే వసుంధర దేవి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించి, విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలు, సోషల్ మీడియ కి బానిస కాకుండా ప్రతిరోజు ప్రణాళికబద్ధంగా చదువుకొని రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి, కళాశాలకి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశాన్ని నిర్వహించి, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతూ రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి వై శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శరత్ కుమార్, అధ్యాపకులు ఆర్ శేఖర్, వి జయ భారత రెడ్డి, ఇ మహేందర్, ఎస్ దేవయ్య, యు రవీందర్, ఎన్ గోపి, ఎస్ సంతోష్, వి అంజయ్య, ఎం మహేందర్ రెడ్డి, జి అశోక్, ఎం శ్రీనివాస రావు, లత, మంగమ్మ, అరుణ, స్వప్న, జ్యోతి, దీపిక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్‌కు భూమి పూజ చేసిన నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**



నేరేళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టేట్ ఫైనాన్స్ 2023- 24 నుండి టీ ఎస్ ఈ డబ డీ ఎస్ సీ బ్ల్యూ ద్వారా 11 లక్షల రూపాయల తోని మంజూరైన సైన్స్ ల్యాబ్ కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పని సరిగా పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకే బడికి పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడం ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాఠశాలల్లో పనులతో పాటు విద్యార్థులకు యూనిఫార్మ్‌ను మహిళా సంఘాల ద్వారా కుట్టించే ఏర్పాటు ప్రభుత్వం చేస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో బోధన జరుగుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిట్ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,డైరెక్టర్లు ఎట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుగ్గిళ్ల రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు కోల శంకర్, నాయకులు మల్లేశం, బైరినేని రాము, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ముక్కోటి ఏకాదశికి సర్వం సిద్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**




శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నేడు జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉత్తర ద్వారం గుండా స్వామివారి దర్శనానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నేడు ఉదయం 4 గంటల నుండి ప్రారంభమయ్యే వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.ఈసారి ప్రత్యేకించి దేవస్థానాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. భక్తులు విచ్చేసే ప్రాంతానికి దశావతారాలతో స్వామివారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యంతో పాటు పాలు పంపిణీకి శ్రీకారం చుట్టారు.ఆలయ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వారం గుండా దర్శించుకునేందు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేటి ఉదయం నాలుగు గంటల నుండి రాత్రి 9:00 వరకు భక్తులకు స్వామివారు దర్శనం ఇవ్వనున్నారని ఆలయ అధికారి తెలిపారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో కార్పొరేట్ శిక్షణ

**- విద్యార్థులు అన్ని పరీక్షల్లో రాణించేలా తర్ఫీదు - ప్రభుత్వ విప్ ఆది**
**- కెజిబివిలలో ఐఐటి, జేఈఈ, నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ప్రారంభం**

**సూర్య వేములవాడ**






కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు(కెజిబివి) లలో ఐఐటి,జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి కెజిబివిలో విద్యార్థినులకు ఐఐటి,జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్‌ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమర్ ఝా కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలోని కెజిబివిలలో ఐఐటి, జేఈఈ, నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ప్రారభించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు అన్ని పరీక్షలలో రాణించేలా తర్ఫీదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో పిల్లలకు వైద్య పరీక్షలు

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం డాక్టర్ కార్తీక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు అందజేశారు. పిల్లలందరినీ సమావేశపరిచి వ్యక్తిగత పరిశుభ్రత, కౌమార దశలో పిల్లల ఎదుగుదల హిమోగ్లోబిన్ లోపం వల్ల పిల్లలలో వచ్చే సమస్యలు ఇతర ఆరోగ్య సంబంధిత విషయాలపై అవగాహన కల్పించరు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శశికుమార్, హేమలత,ఏఎన్ఎం ఉషా దేవి,ఉపాధ్యాయురాలు,టీచర్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అక్రమ పట్టాలను తొలగించాలి

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల రెవెన్యూ పరిధిలో ఉన్న అక్రమ పట్టాలను తొలగిం చాలని మండల కేంద్రానికి చెందిన నాయకులు తహసీల్దార్ విజయ్ ప్రకాష్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులోని 316 సర్వే నంబర్‌లో కబ్జాలో లేని వారికి గతంలో అధికారులు అక్రమంగా పట్టా పాస్ బుక్ లను ఇచ్చారన్నారు.రెవెన్యూ అధికారులు 316 సర్వేనంబర్ గల భూమిని క్షేత్ర స్థాయిలో సర్వే చేసి అనర్హుల పట్టాలను తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మందాల శ్రీనివాస్, గొట్టే శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



### ధర్మపురి నియోజకవర్గానికి

## మేడారం రిజర్వాయర్ రంగధాముని పల్లే చెరువు గుండెకాయ వంటిది

### - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య గొల్లపల్లి**

గొల్లపెల్లి మండలం రంగధాముని పల్లే చెరువును గురువారం రోజున ఇరిగేషన్ అధికారులు మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో తలపున గోదావరి నది ఉండి, ధర్మారం మండలంలో మేడారం రిజర్వాయర్ ఉండి కూడా గత ప్రభుత్వంలో ఉన్న పాలకులు ఇక్కడి ప్రాంత రైతాంగానికి సాగు నీటినీ అందించలేకపోయారని, రంగాధముని పల్లే చెరువు పై ఆధారపడి వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపెల్లి మండలంలోని సుమారు 20 గ్రామాలకు చెందిన 700



ఎకరాలకు పైగా అయకట్టును రైతులు సాగు చేసుకోవడం జరుగుతుంది. ధర్మపురి నియోజకవర్గానికి మేడారం రిజర్వాయర్ రంగధాముని చెరువు అనేవి గుండెకాయ వంటిదని, కానీ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ విప్‌గా, మంత్రిగా వ్యవహరించి ఇక్కడి ప్రాంత నీటిని సిరిసిల్ల సిద్దిపేటకు తీసుకెళ్ళే విధంగా ఆలోచనలు చేశారు. తప్ప ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రంగాధాముని పల్లె వద్ద ఒక రిజర్వాయర్ ఏర్పాటు చేసి రైతులకు సాగు నీరు అందించాలన్న ఆలోచన ఎన్నడూ చెయ్యలేదని, కాళేశ్వరం లింక్ 2 పేరుతో పెద రైతుల భూములను లాక్కొన్నారు తప్ప రైతులకు నీరు ఇవ్వలేదని,ఏ ప్రాజెక్టుకు వ్యయం ఎక్కువ అవుతుందో, కమిషన్లు ఎక్కడ వస్తాయో అక్కడే గత పాలకులు శ్రద్ధ పెట్టారని,ఏది ఏమైనా ఇక్కడి ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించే విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలి

### - జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్

**సూర్య, జగిత్యాల అర్బన్**

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాధలు జరుగవని జీబ్రా క్రాసింగ్ భద్రత గురించి స్కూల్ యాజమాన్యం చక్కగా వివరించారని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం లోని సూర్య గ్లోబల్ పాఠశాలలో జాతీయ భద్రతా మాసోత్సవాలు గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లడుతూ జీబ్రా క్రాసింగ్ భద్రత, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియామాలు, ప్రాంతీయ చిత్రాలు చిన్నారులు చాలా బాగా చిత్రీకరించి, అవగాహన కల్పించడం ఆనంద దాయకమన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, మద్యం త్రాగి బండి నడపడం వలన జరిగే ప్రమాదాలను వివరించారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారిని



అభినందిస్తూనే హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించాలన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్ధదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ ఎస్సై మల్లేశం మాట్లాడుతూ హెల్మెట్ ధరించిన వాహనదారులకు పూలు అందించి అభినందించారు. పాఠశాల డ్రైవర్‌లకు హెల్మెట్ లను బహుమతిగా అందించారు. ట్రాఫిక్ గురించి చిత్రాలను ప్రదర్శించిన చిన్నారులను అధ్యాపక బృందాన్ని డీటీఓ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై మల్లేశంలు అభినందించారు.ఈ కార్యక్రమంల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, డైరక్టర్స్ హరిచరణ్ రావు, మౌనికరావు, రజిత, అసిస్టెంట్ మీటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రామారావు, ప్రమీల, అభిలాష్, రియాజ్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని శివ వీధి, కృష్ణానగర్ లలో గల ఆల్ఫోర్స్ స్కూళ్లలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి పండుగ ఆచారాల సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని, పండుగ పల్లె శోభను పెంపొందిస్తుందని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.అట్టహాసంగా ఏర్పాటు చేసిన ముందస్తు సంక్రాంతి సంబరాలకు అమాట్-2024 టాపర్స్ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభించడానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ గోదాదేవి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లె శోభను తలపిస్తుందని, ఈ పండగ ద్వారా సకల శుభాలు జరుగుతాయన్నారు. ఈ పండుగకు భారతదేశంలో చాలా విశిష్టత ఉన్నదని మన దేశంలోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం ఈ పండుగను చాలా వేడుకగా కుటుంబ సభ్యుల ఆనంద ఉత్సవాల మధ్య గొప్పగా జరుపుకుంటారని చెప్పారు.మొదటగా భోగి పండుగతో ప్రారంభమై రెండో రోజు మకర సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగతో కార్యక్రమాలను పరిపూర్ణంగా నిర్వహించుకుంటారని చెప్పారు. భోగభాగ్యాలు కలగడానికి భోగి పండుగను, సకల శుభాలు పొందడానికి సంక్రాంతిని, సౌభాగ్యం కలగడానికి కనుమ పండుగను చాలా ఆచార సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం గొప్ప ఆనందంగా భావిస్తారని నేటికి తరగని ఉత్సాహంతో ఈ గొప్ప సాంప్రదాయాన్ని పాటించడం మన భారత దేశ ఔన్నత్యానికి ఒక గొప్ప ప్రతీక అని చెప్పాడు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సంక్రాంతి వచ్చిందే తుమ్మెద నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. పాఠశాల ప్రాంగణాన్ని పల్లె వాతావరణం తలపించే విధంగా చక్కగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అమాట్ టాపర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.





## పంచాయితీ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్

**సూర్య పెగడపల్లి**



గ్రామపంచాయతీ ఆర్థిక సంవత్సర అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ పేర్కొన్నారు. మండలంలోని రాముల పల్లె, వెంగళాయ పేట గ్రామాల్లో గురువారం నర్సరీలను పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, కంపోస్ట్ షెడ్, డంపింగ్ యార్డ్‌లను రఘువరన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం, పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించకుండా త్వరితగతిన పనులు చేయాలని క్షేత్ర సహాయకులకు సూచించారు. ఆర్థిక సంవత్సరానికి ఈజీఎస్ యాక్షన్ ప్లాన్ల ఐదు నెలలకు నూటపదిహేను పనులు ఈ మార్చి నెలాఖరు లోపు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో అనిల్, టి ఏలు నాని, రాజేశం, పంచాయతీ కార్యదర్శులు శివప్రసాద్, కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజాను ఉపయోగిస్తే చట్ట ప్రకారం చర్యలు

### - సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి

**సూర్య మెట్‌పల్లి**



సంక్రాంతి పండుగకు గాలి పటాలతో పాటు పక్షులను ఎగరనిద్దామని చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అన్నారు. గాలి పటాలు (పతంగులు) ఎగరడం కోసం వినియోగించే గాజా పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని ఈ యొక్క చైనా మాంజాను నిల్వచేసిన, రవాణా చేసిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ యొక్క చైనా మాంజా ను ఎవరైనా తయారు చేసిన లేదా, అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

## రైతులకు తగు సూచనలు చేసిన శాస్త్రవేత్తలు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో, ఎరువాకా కేంద్రం దాట్సి, కరీంనగర్ నుండి వచ్చిన శాస్త్ర వేత్తలు, మండలంలోని గ్రామాలలో ఆయిల్ పామ్ పంటలు క్షేత్ర సందర్శనలు చేసారు, అనంతరం రైతులకు సాగు గురించి తగు సూచనలు వివరిస్తూ,రైతులు సంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అందులో ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులు, అధిక దిగుబడులు పొందవచ్చని, ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలు గురించి రైతులకు పూర్తి స్థాయిలో, అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెల్గటూర్, ఎండపల్లి మండలాల వ్యవసాయ అధికారులు సాయి కిరణ్, మహేష్ అలాగే శాస్త్రవేత్తలు రాజేంద్ర ప్రసాద్, మదన్ మోహన్,వెంకట రమణ, వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్, మౌనిక, ఫిరదోస్, లావణ్య, స్రవంతి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన విశ్వహిందూ పరిషత్ భజరంగ్ ధళ్ సభ్యులు

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలోని కండ్లపెల్లి గ్రామంలో గత నెల క్రితం బావిలో పడి మరణించిన భజన బృందం సభ్యుడు తిర్రి రాజన్నకు మానవ దృక్పదంతో విశ్వహిందూ పరిషత్ భజరంగ్ ధళ్ సభ్యులు 9,000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అర్చకులు వోద్దిపర్తి మధుకూమార్‌చార్యులు, బిజేపి మండల అధ్యక్షులు ఆడపు నర్సయ్య, శ్రీ కృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఓగుల అజయ్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బండారి రవి, ఉపద్యాక్షులు గషకుర్థి రమేష్, భజరంగ్ ధళ్ అద్యక్షులు భీమన్న, సభ్యులు కోట కిషన్, పర్వతం శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ భజరంగ్ ధళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
శుక్రవారం 10 జనవరి 2025


# జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ప్రభుత్వం జారీ చేసే ఆదేశాలను పాటిస్తూ జిల్లా అభివృద్ధికి తోడ్పడుతూ జిల్లాకు రాష్ట్రంలో ఉన్నత స్థానం కల్పించాలని ఈ సందర్భంగా గెజిటెడ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తూము రవీందర్, కార్యదర్శి లెంకల బ్రహ్మానంద రెడ్డి, సహ అధ్యక్షులు కే. అలివేని, కోశాధికారి కే. కరుణాకర్, ఉపాధ్యక్షులు వై. కుమార్, ఎండీ. సాజిద్ అలి, అంజని, యమ్. కరుణాకర్, సంయుక్త కార్యదర్శుల జి. శ్రీనివాస్, ఎస్. మధు, జే. అనూష, ఆర్. అలేఖ్య, కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి. సురేశ్, ప్రచార కార్యదర్శి సిహెచ్. శ్రీకాంత్, కార్యాలయ కార్యదర్శి టి. శంకర్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శి ఆర్. తిరుమల్, క్రీడల కార్యదర్శి జి. మధు బాబు, మరియు కార్యవర్గ సభ్యులు జి. గంగ ప్రణవ్, కే. సతీష్, వి. రాఘవేంద్ర చారీ, సి. సిందూరి, మరియు జిల్లా అధికారులు, అన్ని శాఖధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ విజయవంతం చేయడం జరిగింది.

# కమాన్ పూర్ మండలంలో మరో ఆరు ఎంపీటీసీ స్థానాలు పెంచండి

## - ఎంపీడీఓకు వినతిపత్రం అందింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో ప్రస్తుతం ఉన్న ఏడు ఎంపీటీసీ స్థానాలకు తోడుగా అదనంగా మరో ఆరు ఎంపీటీసీ స్థానాలను పెంచాలని కోరుతూ ఎంపీడీఓ లలితకు గురువారం మండల బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పరిపాలన సౌలభ్యం రిత్యా పెరిగిన జనాభా, ఓటర్ల సంఖ్య నేపథ్యంలో కమాన్ పూర్ మండలంలో ఎంపీటీసీ స్థానాలను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కమాన్ పూర్, సిద్దిపల్లె గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం ఉన్న రెండు ఎంపీటీసీ స్థానాలకు అదనంగా మరో రెండు ఎంపీటీసీ స్థానాలు పెంచాలి. జూలపల్లి గ్రామ పంచాయతీలో గల రెండు ఎంపీటీసీ స్థానాలకు, మరో ఎంపీటీసీ స్థానం అదనంగా పెంచాలి. మూడు గ్రామ పంచాయతీలైన గుండారం, పేరపల్లి, గొల్లపల్లి లకు ఒక్కటే ఎంపీటీసీ స్థానం ఉందని, ఇందులో గుండారం గ్రామ పంచాయతీలోని గుండారం, రాజాపూర్ గ్రామాలకు ఎంపీటీసీ స్థానం పరిమితం చేసి పేరపల్లి, గొల్లపల్లి రెండు గ్రామ పంచాయతీలకు కలిపి ప్రత్యేకంగా మరో ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలి. అలాగే రొంపకుంటలో ప్రస్తుతం ఉన్న ఒక్క ఎంపీటీసీ స్థానానికి అదనంగా మరో ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలి. పెంచికల్ పేట్, నాగారం రెండు గ్రామ పంచాయతీలకు కలిపి ఉన్న ఒక్కటే ఎంపీటీసీ స్థానం ఉండగా ఇందులో ప్రస్తుతం ఉన్న ఎంపీటీసీ స్థానాన్ని పెంచికల్ పేట్ కు పరిమితం చేసి నాగారం గ్రామ పంచాయతీలోని నాగారం, లింగాల, రేపల్లె వాడ, శాలపల్లెలకు ప్రత్యేకంగా మరో ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటి కొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, ఏ. ఎం.సీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు తోడేటి రాజీర్, ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# అర్హులందరికీ జాబ్ కార్డులు అందజేసి పని కల్పించాలి

## - ఏపీవో మంజుల, టెక్నికల్ అసిస్టెంట్లను అభినందించిన డి ఆర్ డి ఓ కళాందిని

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



గ్రామాల్లో అర్హులందరికీ జాబ్ కార్డులు అందజేసి ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలని డి ఆర్ డి ఓ కళాందిని అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం లో 2023-2024 సంవత్సరానికి గాను నిర్వహించిన పనులు, చెల్లింపు వేతనాలపై 14 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. మండలంలోని 24 గ్రామపంచాయతీలో చేసిన పనుల పై చర్చించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో మూడు కోట్ల 68 లక్షల 73 వేల ఖర్చు చేసి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించి కూలీల సంఖ్య పెంచాలన్నారు. కూలీల సంఖ్య పెంచితేనే గ్రామాల అభివృద్ధికి అధిక సంఖ్యలో నిధులు మంజూరవుతాయన్నారు. సోషల్ ఆడిట్ సభ్యులు గ్రామ గ్రామాన ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారన్నారు. ప్రజా వేదికలో ఏలాంటి ప్రాడింగ్ గుర్తించలేదన్నారు. గ్రామాల్లో అక్కడక్కడ చిన్నచిన్న పొరపాట్లు జరిగాయని మరోసారి ఫీల్డ్ అసిస్టెంట్లు పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. మండలంలో ఉపాధి హామీ పనులను సక్రమంగా నిర్వహించి, ఏలాంటి ప్రాడింగ్ లేకుండా పనులు నిర్వహించిన ఏపీవో మంజుల, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, మమతలను డి ఆర్ డి ఓ అభినందించారు. సామాజిక తనిఖీ కార్యక్రమానికి విచ్చేసిన డి.ఆర్.డి.ఓ ను ఎంపీడీవో రామ్మోహన చారి బోకే అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సత్యనారాయణ, పరిశీలకులు శరత్, ఏవివో కొమురయ్య, ఎంపీడీవో రామ్మోహన్ చారి, ఏపీవో మంజుల, ఎంపీఓ కిరణ్ టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, మమత, సత్యనారాయణ, ASO గణేష్, హరి, దేవేందర్, వేణు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక తనికి సభ్యులు, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 సీనియర్ ఇన్స్పెక్టర్‌గా పోగుల స్వామి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ సీనియర్ ఇన్స్పెక్టర్‌గా పోగుల స్వామిని నియమిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన శ్రీరాంపూర్ డివిజన్ నుంచి ఆర్జీ-3 డివిజన్‌కు బదిలీ పై రానున్నారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ డివిజన్‌లో సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామిని ఎస్ అండ్ పి సి సిబ్బంది ఘనంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

# మల్యాల మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల మోడల్ స్కూల్, కాలేజీలో విద్యార్థుల ప్రవేశాలకు మోడల్ స్కూల్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. 6 నుండి 10తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు గాను, 2025-26 విద్య సంవత్సరానికిగాను మోడల్ స్కూల్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 3 న ప్రవేశ పరీక్ష, ఓసీలకు ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుందని, ఇతరులు రూ.125 ఆన్లైన్ ఫీజు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. www.telangana ms.cgg. go v.in అనే వెబ్‌సైట్‌లో ఫిబ్రవరి 28వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సత్యనారాయణ సూచించారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలి

**సూర్య, మంథని**



మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ముందు సర్వే నెంబర్ 1013లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడం పై చర్యలు తీసుకోవాలని మేడగోని శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. హైకోర్టు రిట్ పిటిషన్ నెం. 41697/2022 తేది: 16.11.2022 నందు గతంలోఉత్తర్వులు ఇచ్చియున్నారని,ఈ యొక్క ఉత్తర్వులను గౌరవించకుండా వొల్లాల నవ్య తండ్రి సత్యనారాయణ అక్రమ నిర్మాణము మరల మొదలు పెడుతున్నారని పేర్కొంటూ మంథని పట్టణానికి చెందిన మేడగోని శ్రీనివాస్ గౌడ్ గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. కావున ఇట్టి అక్రమ నిర్మాణము మీద హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఫిర్యాదు చేసినా గాని రెండవ అంతస్తు పైన గాని, సెట్ బ్యాక్ గాని ఇప్పటి వరకు దానిని కూల్చలేదని, హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైన హైకోర్టు సూచన మేరకు సెట్ బ్యాక్ మీద, రెండవ అంతస్తు పైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరాడు.

# 11వ తేదీన ఆర్జీ-2 ఏరియాలో 32 వ క్రీడల వార్షికోత్సవము

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ-2 ఏరియా ఆధ్వర్యంలో 32వ క్రీడ వార్షికోత్సవాన్ని ఈ నెల 11 వ తేదీన (శనివారం) రోజున సా. 6.00 గం.లకు సీ.ఈ.ఆర్ క్లబ్ నందు నిర్వహించనున్నట్లు ఏరియా పర్సనల్ డీజీఎం & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 2024-25వ క్రీడా సంవత్సరంలో నిర్వహించిన క్రీడలలో విజయం సాధించిన క్రీడాకారులకు ముఖ్య అతిథి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. కావున క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

# టిపిబిఓ ఉద్యోగ ఫలితాల్లో ఎంపికైన బంగారి సింధుజ

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్ సీర్ ఫలితాలను TGPSC బుధవారం విడుదల చేసింది. 2023 జూలై లో TPBO ఉద్యోగాలకు రాత పరీక్షలు జరిగాయి. అక్టోబర్ నుంచి డిసెంబర్ 23 వరకు ప్రభుత్వం సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్ చేసింది. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బంగారి రమేష్ కూతురు బంగారి సింధుజ TPBO ప్రభుత్వ ఉద్యోగ ఫలితాల్లో ఎంపికైనారు. ప్రభుత్వ ఉద్యోగం రావడంతో అందరూ సింధుజను ప్రశంసించారు. బాల్యం నుండి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో చదువుకున్నానని సింధుజ పేర్కొన్నారు.

# సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 పైన త్రీడి ఆర్ట్

## - ఆర్టిస్టు రామకృష్ణను అభినందించిన రామగుండం ఏసిపి రమేష్

**సూర్య, మంథని**




మంథని పట్టణానికి చెందిన అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణను రామగుండం ఏసిపి మడత రమేష్ అభినందించారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న క్రమంలో భారత ప్రభుత్వం మనల్ని అప్రమత్తం చేయడా నికి ఈమధ్య ప్రవేశపెట్టిన కాలర్ ట్యూన్‌లో చెప్పబడే టోల్ ఫ్రీ నెంబర్ 1930 పైన ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ వేసిన త్రీడీ ఆర్ట్‌ని చూసి రామగుండం ఏసీపి మడత రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. విన్నదానికన్న, చూసినదాని ప్రభావం ఎక్కువ ఉంటుందనీ, ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి కృష్ణ చేస్తున్న ప్రయత్నాన్ని రామగుండం ఏసిపి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. కళ కేవలం వినోదానికి మాత్రమే కాకుండా సమాజంలో ముఖ్యమైన విషయాల కోసం కూడా ఉపయోగపడుతుందని ఆర్టిస్ట్ కృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కృష్ణతో పాటు ఖాజా మొయినొద్దీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సస్పెండ్ అయిన పంచాయతీ కార్యదర్శిపై విచారణ

### - సస్పెన్షన్ ఒకచోట, విచారణ మరోచోట - అనుమానాస్పదంగా ఉన్నతాధికారుల విచారణ

### - కాపాడే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తుల ఆరోపణ

**సూర్య కొడిమ్యాల**

అక్రమ లే ఔట్లకు మద్దతు తెలుపుతూ ఒక్కరోజే 17 ఇంటి నిర్మాణాలకు సంబంధించి అనుమతులు ఇచ్చిన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని అప్పారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును గతంలో జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. నిబంధనలను తుంగలో తొక్కి గ్రామ పంచాయతికి వచ్చే భారీ ఆదాయానికి గండి కొట్టారు. దీనిపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాధు చేయటం తో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అడిషనల్ కలెక్టర్ (స్దానిక సంస్థల) గౌతమ్ రెడ్డి విచారణ చేపట్టి కలెక్టర్‌కు నివేధికను అందించారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన కలెక్టర్ పంచాయితి కార్యదర్శి వెంకటేశ్వర్లు ను సస్పెండ్ చేసి జిల్లా దాటి వెళ్ళవద్దు అని ఆదేశాలు జారీచేశారు. ఈ సస్పెన్షన్ పైన బుధవారం మండలంలోని



పూడూరు గ్రామపంచాయతీలో జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ విచారణ చేపట్టారు కాగా అక్రమాలు చోటుచేసుకున్నది అప్పారావుపేట గ్రామపంచాయతీలో కాగా విచారణ మాత్రం పూడూరు గ్రామపంచాయతీలో విచారణ చేపట్టడం పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారులు కార్యదర్శి వెంకటేశ్వర్లు ను కాపాడే ప్రయత్నంలో భాగంగానే గుట్టు చప్పుడు కాకుండా విచారణ జరిపారని అప్పారావుపేట గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బుధవారం జరిగిన విచారణ లోలోపల జరిగింది అని,పారదర్శకంగా విచారణ మరోసారి చేపట్టి ప్రభుత్వ సొమ్మును కాపాడి ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై విచారణ అధికారి జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం తాను విచారణకు వచ్చానని ఇది అంతర్గత విచారణ మాత్రమేనని విచారణ జిల్లాలో ఎక్కడైనా చేయొచ్చు అని అదీ కలెక్టరేట్ కార్యాలయంలో లేదా జిల్లాలో ఎక్కడైనా విచారణ చేయొచ్చు అని తెలిపారు. పూడూరు గ్రామ పంచాయతికి రెండు (2) కిలోమీటర్ల దూరంలో ఉన్న అప్పారావుపేట లో విచారణ చేపట్టక గుట్టు చప్పుడు కాకుండా పూడూరు గ్రామ పంచాయతి లో విచారణ చేపట్టడం తో అప్పారావు పేట గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# యుజిసి నూతన మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి

### - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్

**సూర్య జగిత్యాల టౌన్**

యుజిసి నూతన మార్గదర్శకాలను వెన క్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగిత్యాలలో గురువారం యుజిసి నూతన డ్రాఫ్ట్ మార్గదర్శకాల ప్రతులను తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజినీకాంత్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు, కళాశాలలో ఉపాధ్యాయులు, అకాడమిక్ సిబ్బంది నియామకం, ప్రమోషన్ కోసం కనీస అర్హతలు ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు ఈ నిబంధనలను తక్షణం తిరస్కరించండి అన్నారు. యుజిసి ముసాయిదా నిబంధనలు 2025 అసిస్టెంట్ ప్రొఫెసర్, వైస్ ఛాన్సలర్ల పోస్టుల నియమక నిబంధనలను సవరించింది. ఈ నిబంధనల ప్రకారం జాతీయ అర్హత పరీక్ష నెట్ ఇకపై అసిస్టెంట్ ప్రొఫెసర్ నియమాకాలలో తప్పనిసరి కాదు అని సూచించింది. దీని



ప్రకారం కనీసం 55% మార్కులతో మాస్టర్స్ ఉన్న అభ్యర్థి నేరుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా రిక్రూట్ చేయబడతారు. అదేవిధంగా వీసీ పోస్టుల నియమకానికి ఎలాంటి అకాడమిక్ విద్యా అర్హతలు లేని వంటి వారు ఈ ముసాయిదా కమిటీ ప్రకారం వైస్ ఛాన్సర్ నియమించబడతారు. ఈ నిబంధనలను ఎస్ఎఫ్ఐ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉన్నత విద్యలో ఒక నిరంకుశమైన మార్పులు ప్రతి ఆరు నెలలకు యూజీసీ గైడ్లెన్స్ మార్పులు చేయడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. అలాగే యుజిసి 2025 డ్రాఫ్ట్ ప్రకారం ఉన్నత విద్యలో ఎలాంటి అర్హత, టీచింగ్ అంటే ఏంటో తెలియనటువంటి వాళ్ళను ఈరోజు ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్గా, వీసీలుగా రిక్రూట్ చేస్తుంది. అలాగే ఈ మార్పులు యుజిసి గైడ్లెన్స్ గా లేవు ఇవి ఎలా ఉన్నాయి అంటే ఒక రాజకీయ పార్టీ బీజేపీ ఆర్ఎస్ఎస్ నిబంధనలుగా అవి కనిపిస్తున్నాయని ఉన్నారు. ఈ ముసాయిదా యూజిసి 2025 ప్రకారం పరిశ్రమ నిపుణులు, పబ్లిక్ అడ్మినిస్ట్రేటర్స్, పబ్లిక్ పాలసీ, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన సీనియర్ ప్రొఫెషనల్ వీసీలుగా నియమించబడుతారు. దీనివల్ల భవిష్యత్తులో ఉన్నత విద్యలో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని చెప్పారు. ఉన్నత విద్యలో ఇలాంటి మార్పులు చేయడం వల్ల దేశంలో అశాస్త్రీయమైన భావనలు విపరీతంగా భవిష్యత్తులో ఏర్పడతాయని నొక్కి చెప్పారు. ఈ మార్గదర్శకాలను తక్షణం వెనక్కి తీసుకోవాలని లేని ఎడల దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, వరుణ్, కార్తీక్, రిషిధర్ చందు, నిమిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ విగ్రహ కమిటీ ఎన్నిక

**సూర్య కోరుట్ల రూరల్**



ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహం ఏర్పాటుకు, నూతన విగ్రహ ప్రతిష్ట కమిటీని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గజ్జల స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో, కోరుట్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన వనతడుపుల అంజయ్యను, కోరుట్ల నియోజకవర్గ విగ్రహ కమిటీ అధ్యక్షులుగా ఎంపిక చేయడం జరిగిందని అధ్యక్షులు, గజ్జల స్వామి తెలియజేశారు. త్వరలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో కమిటీలు వేస్తామని, ఈ జనవరి 31న కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో గద్దర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని, అంజయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం సంతోషంగా ఉందని తన బాధ్యతలను. సక్రమంగా నిర్వహిస్తానని ఆయన తెలియజేశారు.

## పంచాయతీ కార్యదర్శి కుటుంబానికి ఆర్థికసాయం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బీబీ రాజ్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ కు చెందిన రాసమల్ల తిరుపతి కుటుంబానికి తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య సంఘం జగిత్యాల జిల్లా శాఖ విరాళంగా 1,00,000/- ప్రకటించారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, డిపిఓ మదన్ మోహన్‌ల చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ రవి బాబు, గొల్లపల్లి ఎంపీఓ సురేష్ రెడ్డి, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి సతీష్ కుమార్, సభ్యులు కొమురయ్య, రవిరాజు, రాజిరెడ్డి, రవీందర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ 'ఆది' కృషి

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో 42 లక్షల 4 వేల విలువ గల 42 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ చెక్కులను,11 లక్షల 72 వేల విలువ గల 29 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీలతో ప్రజా పాలన సాగిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర శ్రేయస్సు సాధ్యమని కొనియాడారు. చెక్కులు అందజేసిన లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య కళాశాలలో ఖాళీలు భర్తీ చేయాలని మంత్రికి జగిత్యాల ఎమ్మెల్యే వినతి

**సూర్య జగిత్యాల**



వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గురువారం హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జగిత్యాల పట్టణములో మంజూరైన వైద్య కళాశాల భవన నిర్మాణాము పనులు నిలిచిపోయి వున్నవని, వైద్య కళాశాల ప్రిన్సిపల్ పోస్ట్ ఖాళీగా వున్నదని వినతి పత్రంలో తెలిపారు. అలాగే జిల్లా ప్రధాన ఆసుప త్రి సూపరింటెండెంట్ పోస్ట్ కూడా ఖాళీగా వున్నదని, వైద్య కళాశాల కు అనుబంధ 200 పడకల ఆసుపత్రి మంజూరీ కాలేదని కావున వైద్య కళా శాల భవనముతో పాటు అనుబంధ అసుపత్రి వెంటనే మంజూరీ చేయగ లరని కోరారు. ఖాళీగా వున్న, ప్రిన్సిపల్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిం టెండెంట్ పోస్టులు కూడ వెంటనే భర్తీ చేయగరని వినతి పత్రాన్ని అందజే యగా మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

## మోడల్ స్కూల్‌లో ఉచిత కంటి పరీక్షలు

**సూర్య-కథలాపూర్**



మోడల్ స్కూల్ విద్యార్థులకు మండల కేంద్రంలోని త్రినేత్రి ఐ కేర్ ఆస్పత్రి ఆద్వర్యంలో గురువారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల్లో 105 మంది విద్యార్తులు కంటి పరీక్షలు చేయించుకున్నటులు ట్రినేత్రి ఐ కేర్ నిర్వాహకుడు మైస శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత,ఉపాద్యాయులు రాజు జాదవ్, రవికుమార్, గంగారాం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పతంగుల విక్రయ కేంద్రాలలో అటవీశాఖ అధికారులు తనిఖీలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



చైనా మాంజా అమ్మకాలను కట్టడి చేయాలని ప్రభుత్వం నిర్ణయంతో జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.రవి ప్రసాద్ ఆదేశాలతో జిల్లా కేంద్రంలోని పలు పతంగుల దుకాణాలపై అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గురువారం టవర్ ప్రాంతంలోని దుకాణాలలో తనిఖీ నిర్వహించిన అధికారులు మాంజాను ఎవరు అమ్మ వద్దు అంటూ, ఎవరైనా నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మారావు, డిఆర్ఓలు జి.శ్రీనివాస్, రవి కుమార్, సెక్షన్ అధికారులు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, బీట్ అధికారులు గోపాల్, శ్రీనివాస్, రఫీలు పాల్గొన్నారు.

## పంప్ హౌస్ నీటిని తక్షణమే విడుదల చేయాలి

**సూర్య ఎండపల్లి**



మండలంలో కాలువ నీటిపై ఆధారపడి వ్యవసాయం సాగించే ముంజంపల్లి, మారేడుపల్లి,ఉండేడ, పాలకుర్తి మండలంలోని వేమునూరు గ్రామాల రైతు లకు పంటల సాగు కోసం తక్షణమే వేమునూరు పంప్ హౌస్ నీటిని విడు దల చేయాలని అలాగే కెనాల్ నీటిని విడుదల చేయాలని కోరుతూ గ్రామల రైతులు రాజారంపల్లి గోదావరిఖని రహదారిపై ఉండే డ కూడలి వద్ద నిర సన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేసే మూడు గ్రామాల రైతులు ప్రతి సంవత్సరం సాగు నీటి కోసం ఎదురుచూసే పరిస్థితి ఉందని గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా సాగు నీటికి శాశ్వత పరి ష్కారం చూపించాలని వారు కోరారు.

## కోతుల దాడిలో మహిళకు గాయాలు

**సూర్య మల్యాల**



కోతులు దాడిలో మహిళకు తీవ్ర గాయాలుయ్యాయి. ఈ ఘటన మల్యాల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్యాల లో నివసిస్తున్న అమృతమ్మ అనే మహిళ ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ఒక్కసారిగా దాదాపు 20 కోతులు గదిలోకి చొరపడ్డాయి. ఇంట్లో ఉన్న వస్తువులను చిందర వందర చేయడంతో నిలువరించిన మహిళపై మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచాయి. మెడపై గాయం అవ్వడంతో స్థానికులు అంబులెన్స్ సమాచారం ఇవ్వడంతోమహిళను అంబులెన్స్ లో జగిత్యాలప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఆధ్యాత్మికతతో మాఘ అమావాస్య జాతర నిర్వహించాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - మామిడిపల్లి రాములోరి మాఘ అమావాస్య జాతర ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం

**సూర్య కోనరావుపేట**




వేములవాడ అనుబంధ దేవాలయమైన కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి సీతారాముల ఆలయంలో మాఘా అమావాస్య జాతరను ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయం శ్రీ సీతారామ స్వామి ఆలయం నందు మాఘ అమావాస్య జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.జనవరి 29 రోజున మాఘ అమావాస్య జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే మాఘ అమావాస్య జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని ప్రభుత్వ విప్ సూచించారు. జాతర ను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.జాతర ఉత్సవాలకు సుమారు 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆ స్థాయిలో మనం జాతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.జాతరకు వచ్చే భక్తులకు చలువ పందిళ్లు , త్రాగునీటి వసతి, పారిశుధ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు.జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఆలయ ఆవరణలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఆలయ ప్రాంగణంలో నూతనంగా కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.. అలాగే 50 వేల లీటర్ల ట్యాంక్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.. ఘాట్ రోడ్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో వెంటనే కాంట్రాక్టు రద్దుచేసి నూతనంగా టెండర్లకు పిలవాలని తెలిపారు.. ఇప్పటికే వేములవాడ రాజన్నఆలయ అభివృద్ధి, పలు పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు..మా ప్రాంతాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో వేములవాడ టెంపుల్ ఈఓ వినోద్ రెడ్డి,ఆలయ ఈఈ రామ్ కిషన్ రావు, డీఈ మహిపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా,తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు,ఎంపీడీఓ శంకర్ రెడ్డి,గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రపంచ వేదికపై ప్రసంగించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య గన్నేరువరం**




ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ వేదికపై తమ ఉపన్యాసాలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు. గన్నేరువరం మండలం జంగపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో "టెడ్ ఎడ్ స్టూడెంట్స్ టాక్స్ క్లబ్" ను, విద్యార్థుల అవగాహన కోసం ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జంగపల్లి ప్రభుత్వ పాఠశాల టెడ్ ఎడ్ కోచింగ్ కోసం గుర్తింపు పొందిన రాష్ట్రంలోనే ఏకైక ప్రభుత్వ పాఠశాల అని చెప్పారు. ఈ గుర్తింపు వెనుక ఎంతోమంది ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి ఉందని తెలిపారు. ఈ శిక్షణ ప్రభుత్వ విద్యార్థులకు భవిష్యత్తులో మంచి మార్గం చూపుతుందన్నారు. విద్యార్థులంతా టెడ్ ఎడ్ లో పాల్గొనాలని సూచించారు. ఉపాధి, ఉద్యోగ సాధనకు భావవ్యక్తీకరణ చాలా ముఖ్యమని అన్నారు. టెడ్ వేదికపై ప్రభుత్వ విద్యార్థి సత్తా చాటి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. తద్వారా భవిష్యత్తులో జరగబోయే పోటీలకు మరింతమంది ముందుకు వస్తారని సూచించారు. ఆత్మవిశ్వాసంతో, శ్రద్ధతో ఏదైనా సాధ్యమేనని తెలిపారు. టెడ్ ఎడ్ లో పాల్గొనేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల్లో ప్రేరణ పెంపొందించే సినిమాలను చూపించాలని, ఆ సినిమాపై విద్యార్థుల అభిప్రాయాన్ని పేపర్ పై రాయించాలని సూచించారు.ఈ సందర్భంగా జంగపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను సూచించే పిపిటిని కలెక్టర్ తిలకించారు. మత్తు పదార్థాలు, స్నేహిత, నషా ముక్త భారత్, కుక్కకాటు-జాగ్రత్తలు, కిచెన్ గార్డెన్, ఫోక్సో చట్టం వంటి వాటిపై విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. రామ్ చరణ్ అనే విద్యార్థి గీసిన కలెక్టర్ చిత్రపటాన్ని కలెక్టర్ కు అందజేశారు. అనంతరం పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని, వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, మండల విద్యాధికారి రామయ్య, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కే.శారద పాల్గొన్నారు.

# అమలు కాని హామీలతో రైతులను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - అక్రమ అరెస్టులతో గొంతు నొక్కే ప్రయత్నం -ప్రజలను నయవంచన చేస్తున్న ప్రభుత్వం

## - మాజీ శాసనసభ్యులు సుంకె శంకర్

**సూర్య గంగాధర**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అమలు కాని హామీలను ఇచ్చి అభ్యపెడుతుందని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం ఓ ఫంక్షన్ హాల్లో విలేకరులతో మాట్లాడుతూ. అన్యాయాన్ని అడిగితే అక్రమ అరెస్టులు చేసి ప్రతిపక్షాన్ని గొంతు నొక్కి ప్రయత్నం చేస్తుందన్నారు. కేటీఆర్ పై అక్రమ అరెస్టులు సరికాదన్నారు. రైతు భరోసా పేరుతో ఎకరాకు సంవత్సరానికి 15000 ఇస్తానని మాట మార్చి 12,000 కుదించారు అన్నారు. పండగకి ఇస్తానన్న రైతు భరోసా జనవరి 26 అంటూ కాలయాపన చేస్తుందన్నారు. దరఖాస్తులు అవసరం లేకుండా సాగు భూమి ఎంత ఉందో ప్రభుత్వానికి తెలియదా అని ఏద్దేవా చేశారు. చొప్పదండి నియోజకవర్గం రైతులు నారాయణపూర్ రిజర్వాయర్ నీటిపై ఆధారపడుతున్నారని నాలుగు రోజుల్లో ఎల్లంపల్లి నుండి పైపు లైన్ ద్వారా రిజర్వాయర్కు నీటిని విడుదల చేసి సాగునీరు అందిం చాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో తెలంగాణ ఉద్యమకారులను ఆపలేరు అన్నారు అన్ని వర్గాల ప్రజలు తమకు రావలసిన సంక్షేమ పథకాలపై రోడ్డెక్కు తున్నాం్నారు. 50% రుణమాఫీ మాత్రమే పూర్తయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దూలం బాల గౌడ్, బిఆరెస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





# ఆరోగ్య మహిళ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య తిమ్మాపూర్**

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య మహిళ క్యాంపును సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట గ్రామ పంచాయితీ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళ లతో మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి మహిళకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు జరగాలని, ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఈ ఉచిత వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా గ్రామాల్లోనూ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళా పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి అవసరాన్ని బట్టి ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీఓ విజయ్ కుమార్, కోఆర్డినేటర్ సనా, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.



# పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా ప్రజా పాలన

## - ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే

## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

ఒకప్పుడు మాంచెస్టర్ ఆఫ్ రామగుండం గా ఖ్యాతి గడించిన రామగుండం నియోజకవర్గానికి పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఇక్కడ ఎన్టీపీసీ మిలీనియం హాల్ లో పాలకుర్తి, అంతర్గాం మండలాలకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారందరికీ అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా మండలాల పరిధిలో ఉన్నటువంటి ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు, పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న ప్రజల ఆలోచన విధానం ఏ విధంగా ఉంది, ఇంకా ప్రజలకు ఏం కావాలి అనే విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధం అవుతున్న తరుణంలో అర్హులైన పేదల అందరికీ ఈ పథకాలు అందేలా చూడాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. అధికారులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలు, తమ పార్టీ మండల స్థాయి నాయకులు సమస్యలపై కార్యాలయాలకు వచ్చిన సమయంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో పూర్తిస్థాయిలో సహకరించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అధికారులకు సూచించారు.

# అడ్రియాలలో చల్లటి గాలి కోసం ప్రతి నెల రూ.12 లక్షలు నిధులు కేటాయింపు

**- ఇప్పటికే ప్రతి నెల రూ.35 లక్షల చెల్లింపు**



**సూర్య, సెంటినరీ కాలనీ 04 :** దేశంలోనే అతిపెద్ద గనిగా పేరుందిన అడ్రియాల గనిలో ఉద్యోగులకు చల్లటి గాలి కోసం అదనంగా మరో రూ.12 లక్షలు చెల్లించాలని యజమాన్యం నిర్ణయించింది. ఓసీపీ-2 క్వారీలోని 120 మీటర్ల లోతుల్లోంచి అడ్రియాల గని పంచ్ ఎంట్రీ లు నిర్మితమయ్యాయి. ఈ గనిలో జర్మనీ దేశానికి చెందిన అత్యాధునిక లాంగ్ వాల్ టెక్నాలజీ యంత్రాల ద్వారా బొగ్గు తీస్తూ ఉంటారు. అన్ని గనులు 0-300 మీటర్ల లోతుల్లోంచి బొగ్గు తీస్తే ఈ గనిలో మాత్రం 300-800 మీటర్ల లోతుల్లోంచి బొగ్గు తీస్తారు ఈ గనిలో 4 సీమ్ లు,12 ప్యానల్స్ ఉన్నాయి. మొదటి సీమ్ లో 3 ప్యానెల్ ల నుండి బొగ్గు తొలగించారు. గని లోతు ఎక్కువగా ఉండడంతో కార్మికులకు ఉద్యోగులకు గని లోపల వేడిమి(గర్మీ) తీవ్రంగా ఉంది . దీంతో పని స్థలాల వద్ద ఉద్యోగులకు పని చేయడం ప్రతి రోజు చాలా ఇబ్బంది అవుతుంది. వేడమిని నివారించడానికి గనిలో ఇప్పటికే భారీ చిల్లింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. వన్ సీమ్ పీఈ-3 వద్ద చిల్లింగ్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. 80 క్యూబిక్ మీటర్లు/ ఫర్ సెకండ్ కు లోపలికి గాలిని పంపిస్తున్నారు. గని ప్రారంభంలో 9 డిగ్రీలతో ప్రారంభమైన గాలి లాంగ్ వాల్  ఫేస్ వద్దకు వెళ్లే వరకు 25-26 డిగ్రీల చల్లటి గాలి చేరుతుంది. ఈ చల్లటి గాలి గనిలోకి పంపినందుకు చిల్లింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ కు ప్రతి నెల రూ.35 లక్షల బిల్లు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో గని లోపల ఆరు కిలోమీటర్ల లోతుల్లో పనులు నడుస్తుండగా సరిగ్గా చల్లటి గాలి అందడం లేదని అధికారులు గుర్తించారు. ఈ మేరకు ప్రస్తుతం 80 క్యూబిక్ మీటర్లు/ ఫర్ సెకండ్ గాలి  లోపలికి పోతూ ఉండగా దీనికి అదనంగా 40 క్యూబిక్ మీటర్లు/ ఫర్ సెకండ్ ను కలిపి మొత్తం 120 క్యూబిక్ మీటర్లు/ ఫర్ సెకండ్ కు గాలిని పంపించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఈ చల్లటి గాలికి రూ.35 లక్షలు చెల్లిస్తుండగా, దీనికి అదనంగా రూ.12 లక్షలు కలిపి మొత్తం రూ.47 లక్షలు ప్రతి నెల చెల్లించాలని యజమాన్యం నిర్ణయించిందని జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, మేనేజర్ కోడం జనార్ధన్, ఈ అండ్ ఎం ఏజీఎం యాదయ్య, ప్రాజెక్టు ఇంజనీర్ రఘురాములు తెలిపారు. ఈ గని ఇబ్బందులను గ్రహించిన సీ అండ్ ఎండీ నునవాత్ బలరాం, డైరెక్టర్లు జీ.వెంకటేశ్వర్ రెడ్డి,బి సత్యనారాయణరావు లు స్పందించి అదనపు నిధులను మంజూరు చేశారని వారు తెలిపారు.మార్చ్ నెలలో అదనపు గాలి పంపించడం ప్రారంభమవుతుందని తెలిపారు.

## కనికరం లేని కొడుకులు

# తండ్రిని ఇంటిలో నుంచి గెంటివేత

**- ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణములో వృత్తి పనులతో జీవిస్తున్న కుటుంబం కు చెందిన కాంజెట్టి చంద్రయ్య అనే (80), వృద్ధ తండ్రిని ఇద్దరు కన్నకొడుకులు బుధవారం రాత్రి తమ స్వంత ఇంటిలో నుంచి గెంటివేయడంతో జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించారు. తమ కోడళ్ల ప్రోద్బలంతో తమను ఇంటి లో నుంచి గెంటివేశారని రోదిస్తు ఆ తండ్రి చెప్పాడు. వెంటనే ఆ వృద్ధ తండ్రికి తన ఇంట్లో బుధవారం రాత్రి ఆశ్రయమిచ్చి భోజన వసతి సౌకర్యాలు హరి ఆశోక్ కుమార్ కల్పించారు. గురువారం ఉదయమే ఆ కొడుకుల వద్దకు తమ సంఘ ప్రతినిధులతో వెళ్లిన జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆ కనికరంలేని కొడుకులకు,కోడళ్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.వయోవృద్ధుల సంక్షేమ,రక్షణ చట్టం పై అవగాహన కల్పించారు.నిరాదరిస్తే 6 నెలల వరకు జైలు శిక్ష,జరిమానా కొడుకులు,కోడళ్లకూ ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో విధిస్తారని,ఇది వరకు విధించిన కేసుల వివరాలను వారికి వివరించారు.ఈ కౌన్సెలింగ్ తో ఆ కొడుకులు,కోడళ్లు స్పందించారు. తిరిగి ఆ వృద్ధుడికి వారు క్షమాపణలు చెప్పి తమ ఇంటిలోకి ఆహ్వానించారు. మళ్లీ వారి పోషణ,బాగోగులు చూసుకుంటామని సమ్మతి పత్రం రాసిచ్చారు.ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,బొబ్బటి కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపికయిన కోరా విద్యార్థి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అక్టోబర్ నెలలో మహబూబ్?నగర్? జిల్లాలోని కోసిగిలో జరిగిన 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాలికల విభాగంలో హ్యాండ్ బాల్ గేమ్ లో కరీంనగర్ జిల్లాకు చెందిన కోరా జాన్సన్ విద్యార్థులు యోగేశ్వరి, రాగిణి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు పాల్గొన్నారు తగిన పోటీని ఇచ్చి జె. యోగేశ్వరి నాయకత్వంలో కరీంనగర్ జిల్లా"రెండవ స్థానంలో నిలిచింది యోగేశ్వరి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయింది ఈనెల 10వ తేదీ నుండి14వ తేదీ వరకు మహబూబ్?నగర్?లో జరిగేజాతీయ స్థాయిహ్యాండ్ బాల్ పోటీలకుపాల్గొనడానికి యోగేశ్వరి హజరుకానుంది దీనికి గాను పాఠశాల యాజమాన్యం చైర్మన్ మహిపాల్ రెడ్డి. డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరిక్రిష్ణ, సంతోష్ రెడ్డిలు విద్యార్థిని పుష్పగుచ్ఛం మెమొంటో ఇచ్చి సత్కరించారు. పాఠశాల డైరెక్టర్లు సింహాచలం హరిక్రిష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా పాల్గొనాలని ఆటలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మా కోరా జాన్సన్ విద్యా ర్థులు ప్రతిరోజు ఆటల్లో శిక్షణ తీసుకుని తగిన శ్రమను కనబరుస్తూ చదువులో, ఆటల్లో ముందుంటున్నారని విద్యార్థుల అభివృద్ధే మా సంస్థ లక్ష్యం అని వారికి అన్ని విధాలా సదుపాయాలు కల్పించటంలో ఎపుడు ముందుంటామని విద్యార్థులను అన్నిరంగాల్లో ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు . తగిన శిక్షణ ఇస్తున్న పీ.ఇ.టి దుర్గరాజుని, విద్యార్థులని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు డైరెక్టర్ సంతోష్ రెడ్డి అభినందనలు తెలియచేశారు.

## హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి పై భయం వీడుదాం పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి పై భయం వీడుదాం - జాగ్రత్తలు పాటిద్దాం అవగాహన కరపత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. హెచ్ఎంపివీ వైరస్ వ్యాప్తి చెందుతుందని వైరస్ పట్ల ప్రజల్లో అవగాహన జాగ్రత్తలకు కరపత్రం ఆవిష్కరించడం అభినందనీయం అన్నారు. కరపత్రం ఆవిష్కరణ ద్వారా ప్రజల్లో పలు సోషల్ మీడియా వేదికలలో వస్తున్న తప్పుడు ప్రచారాలకు ప్రజల్లో అవగాహన పెరుగుతుందని,భయం లేకుండా జాగ్రత్తలను పాటిస్తారని అన్నారు. ఇటీవల ఐఎంఏ ఆధ్వర్యం లో కుక్క కాటు, పాము, తెలు కాటు వంటి చికిత్సలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని, జూనియర్ వైద్యులకు చికిత్స మెలకువలు శిక్షణ ఇచ్చారని అభినందించారు. రోగం వచ్చాక చికిత్స కన్నా రోగం రాకుండా జాగ్రత్తలు పాటించడం ఉత్తమ మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా.సుధీర్, డాక్టర్ వోడ్నాల రజిత తదితరులు పాల్గొన్నారు.



## అభిప్రాయ సేకరణ చేసి అధ్యక్షుని ఎన్నుకోవాలి

**- మండల అధ్యక్ష పదవిలో ఏక పక్ష నిర్ణయం సరికాదు**

**- బీజేపీ మహిళ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూర్య**

**సూర్య పెగడపల్లి**



కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేసే అధ్యక్షుని ఎన్నుకోవాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, బతికపల్లి మాజీ ఎంపిటిసి 1 చింత కింది అనసూర్య ప్రకటనలో పేర్కొన్నారు. మండల బీజేపీ అధ్యక్ష పదవి ఎంపికలో పార్టీ కోసం కష్ట పడ్డవారిని విస్మరించి ఏక పక్షంగా ఎంపిక చేయడం సరైన పద్ధతి కాదని  అనసూర్య మండిపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ మండల అధ్యక్ష పదవికి పార్టీ లో అభిప్రాయ సేకరణ చేసి ఆ నివేదికను జిల్లా కోర్ కమిటీ కి పంపి ఆ తర్వాత త్రిసభ్య కమిటీకి పంపిన తర్వాత అధ్యక్ష పదవిని ప్రకటించాలని కానీ అలాంటి విధానం పాటించకుండా ఓకే ఒక్క నాయకు నికి సమాచారం ఇచ్చి అతనితోనే నామినేషన్ దాఖలు చేసి మండల అధ్యక్షుడిగా ఫైనల్ చేసినట్లు సమాచారం మేరకు, ఈ విషయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు  విధి విధానాలను పాటిస్తూ పార్టీ కోసం కష్టపడ్డ కార్య కర్తలను గుర్తిస్తూ ఆశావహుల అందరి నుంచి అభిప్రాయ సేకరణ చేసి అనంతరం అధ్యక్ష పదవి ఎంపిక చేయాలని,  ఏక పక్ష నిర్ణయం తీసు కుంటే , మా కార్యాచరణ వేరే విధంగా ఉంటుందని ఆమె హెచ్చరించారు.

## ఎంపి నిధుల ప్రొస్టింగ్ పత్రాలు అందజేత..

**సూర్య మెట్పల్లి:-**



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక నిధుల నుండి పట్టణానికి చెందిన ముదిరాజ్ సంఘ భవనానికి రూపాయలు మూడు లక్షల 50 వేలు మంజూరు కాగా ఆ ప్రోస్టింగ్ పత్రాలను బిజెపి నాయకులు గురువారం ముదిరాజ్ సంఘ సభ్యులకు అందజేశారు. ఎంపీ విధులనుండి నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం అత్యధికంగా నిధులు మంజూరు అయ్యాయని బిజెపి నాయకులు తెలిపారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, ముదిరాజ్ సంఘ అధ్యక్షులు నేమూరి బాలకృష్ణ, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్,కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్,యాదగిరి బాబు, ఉరుమట్ల చరణ్,నరేందర్,ఆడెపు చిన్న గంగారం తోకల గంగ నరసయ్య ,నేమురి భూమయ్య,  లక్ష్మీనారాయణ, రమేష్,తోకల వెంకటేష్,రాజేందర్, తోకల సత్యనారాయణ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

**సూర్య మెట్పల్లి:-**



పట్టణ మున్సిపల్ లో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న మారంపల్లి రాజం మరణించగా ఆయన దహన సంస్కారాలకు మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్మికుని మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చైర్ పర్సన్ వెంట బర్ల రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్  సానిటరీ జవాన్ ముజీబ్, నిజాం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ ఉన్నారు

## వరి పంటలను సందర్శించిన వ్యవసాయాధికారి

**సూర్య - కథలాపూర్**

మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట పొలాలకు గురు వారం మండల వ్యవసాయాధికారి యోగిత సందర్శించారు. గంబీర్ పూర్,పెగ్గెర్ల, బొమ్మెన గ్రామాల పంట పోలాలను వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్యారాణి, మౌనిక, సుష్మ శ్రీ, హరీశ్ లు పర్యటించారు.ఈ సందర్భంగా వరి పంటలలో ఆకుముడత పురుగు ఉదృతిని గమనించారు. ఈ పురుగు ఆశించిన మొక్కల ఆకును గూడులాగా మార్చి లోపల పత్ర హరితాన్ని గోకి తిని ఆకులను జల్లెడ లాగా మారుస్తుందని అన్నారు.దీని నివారణకు క్లోరిపైరీఫాస్ 2.5 మీ లీ నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా రెట్కతులు ఉన్నారు.



# పోలీసు సేవలపై అభిప్రాయాలను తెలపండి

## -క్యూఆర్ కోడ్ పోస్టర్లను ను పౌరులకు అందుబాటులో ఉంచండి

## -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:**

శీఘ్ర-ప్రతిస్పందన (క్యూఆర్) కోడ్ ద్వారా పోలీస్ స్టేషన్ లకు వెళ్లిన ఫిర్యాదుదారులు, బాధితులు వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీసు అధికారుల, సిబ్బంది పని తీరు, ప్రవర్తన, స్పందించిన విధానాన్ని తెలియజేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం డీజీపీ గురువారం వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా అందరు యూనిట్ అధికారులతో మాట్లాడి ఈ క్యూ ఆర్ కోడ్ పద్ధతిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించి రామగుండం కమిషనరేట్ కు సంబంధించిన క్యూఆర్ కోడ్ పోస్టర్ లను పోలీస్ అధికారులతో కలిసి సీపీ ఆవిష్కరించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలను జారి చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కంటే తక్కువ కాకుండా క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఏర్పాటు చేయాలని, ప్రతి పోస్టర్ ఏ3 సైజ్ లో ఉండాలని, పోలీస్ స్టేషన్ గేట్లోకి ప్రవేశించిన వెంటనే ప్రతి పౌరుడికి కనిపించేలా, పోలీస్



స్టేషన్ వెలుపల కూడా ఒక పోస్టర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ పోస్టర్లు పాడవకుండా, చిరిగిన, వెలిసిపోయిన లేదా దెబ్బతిన్న చోటవెంటనే కొత్తది ఏర్పాటు చేసే బాధ్యత స్టేషన్ అధికారి దేనిని చెప్పారు. పోలీస్ స్టేషన్ తనిఖీ చేసే అధికారులు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్లు కనిపించేలా, తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రజలకు సులభంగా కనిపించేలా సౌకర్యవంతమైన ప్రదేశాలలో, ప్రధాన కూడళ్ళ వద్ద, జనసమీకరణ ఉన్న ప్రాంతాల్లో క్యూఆర్ కోడ్ పోస్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు, ఫిర్యాదుదారులు, బాధితులు తమ అభిప్రాయాన్ని ఇట్టి క్యూఆర్ కోడ్ ద్వారా సమర్పించే విధానంను సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. క్యూఆర్ కోడ్ ద్వారా పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇ-చలాన్, పాస్‌పోర్ట్ ధృవీకరణ, పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు పోలీసు అధికారుల, సిబ్బంది ప్రతిస్పందన, ప్రవర్తనపై ప్రజల, బాధితుల అభిప్రాయాలను నమోదు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పౌరులు సద్వినియోగం చేసుకోవాలని సీపీ కోరారు. ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్స్, సిఐ లు, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ సతీష్, తదితరులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్ మండల బీజేపీ అధ్యక్షుడిగా కొయ్యడ సతీష్ యాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన కొయ్యడ సతీష్ యాదవ్ ను కమాన్ పూర్ మండల భారతీయ జనతా పార్టీ(బీజేపీ) అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కోయడ సతీష్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మండలంలో (బీజేపీ) పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియమకానికి సహకరించిన కమాన్ పూర్ మండల బీజేపీ నాయకులు మచ్చగిరి రాము, జంగాపల్లి అజయ్, మట్ట శంకర్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదయ్య, మట్ట మల్లేష్ లతోపాటు బీజేపీ కార్యకర్తలకు , నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



# విద్యార్థులకు ఆందోళన డిప్రెషన్ అంశాలపై సైకియాట్రిస్ట్ చే అవగాహన కార్యక్రమం

**సూర్య, తంగళ్లపల్లి**

బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆదేశాల మేరకు, సైక్రియాటిస్ట్ డాక్టర్ ప్రవీణ్ పాల్గొని ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు కు ఒత్తిడి ఆందోళన, డిప్రెషన్ అనే అంశాలపై అవగాహన కల్పిస్తూ వారి మానసిక శ్రేయస్సుకు జాగ్రత్త వహించేలా ప్రోత్సహించారు. విద్యార్థులలో ఉండే మానసిక క్షోభ,ఒత్తిడి మానసిక ఇబ్బందులు ఎదుర్కోవడంలో వాటికి సంబంధిత ఉదాహరణలు చెబుతూ పరస్పర చర్చలను చేశారు.పరీక్షలలో ఎలాంటి ఆందోళన చెందకుండా ఉండేలా వారికి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం ప్రిన్సిపాల్ దర్శనాల పద్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించడం కోసం దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# అవసరం మేర యూరియా ని వాడండి

## - వ్యవసాయ మండల అధికారి ప్రణీత..

**సూర్య, బోయినపల్లి ..**



కోరంలోని ఫ్యాక్స్ సెంటర్ ను చైర్మన్ టీపీ రెడ్డి కిషన్ రెడ్డి తో కలిసి గురువారం సందర్శించిన ఏవో ప్రణీత రైతులతో మాట్లాడుతూ ఒక ఎకరం వరి సాగు చేయడానికి దాదాపు 46 కేజీ ల నత్రజని అవసరం, నత్రజనిని అధికంగా యూరియా రూపంలో అందిస్తాము కాబట్టి 2 బస్తాల యూరియా అవసరం పడుతుంది. పైరుకు నత్రజని అవసరం మొదటి నుండి చివరి వరకు ఉంటుంది . దీనిని 3 లేక 4 దఫాలుగా వాడాలి. నాట్లు వేసేప్పుడు, పిలక దశలో, చిరుపొట్ట దశలో నీరు తీసివేసి బురద పదును మీద చల్లి 24-48 గంటల తర్వాత నీరు పెట్టాలి. విచక్షణ రహితంగా యూరియా వాడితే , యూరియా తేలికగా నీటిలో, గాలిలో కలిసి పోతుంది గాలి, నీరు కలుషితం అవుతాయి. పైరు విపరీతంగా పెరిగి పడిపోతుంది.పూత ఆలస్యంగా వచ్చి పంట కాలం పెరగడం, తాలు గింజలు ఏర్పడ్డం జరుగుతుంది. యూరియా అధికంగా వాడిన పంట దగ్గరకి చీడ పీడలు సులభంగా చేరతాయి అని తెలిపారు.

# బీజేపీ అధ్యక్షుల నియామకం

**సూర్య- సుల్తానాబాద్**





భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వంలో భాగంగా జాతీయ, రాష్ట్ర పార్టీ సూచనల మేరకు సుల్తానాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గా మియ్యాపూర్ గ్రామానికి చెందిన కందుల శ్రీనివాస్ తో పాటు సుల్తానా బాద్ మున్సిపాలిటీ అధ్యక్షులుగా కూకట్ల నాగరాజు లను నియమిస్తూ బీజేపీ పెద్దపల్లి జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి అయ్యన్నగారి భూమన్న ప్రకటన లో తెలిపారు. తమ నియామకానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, శీలారపు పర్వతాలు, జిల్లా సభ్యత్వ ప్రభారి అర్నుల్ల పోశం, అసెంబ్లీ సభ్యత్వ ప్రముక్ పాల్సాని సంపత్ రావు, టౌన్ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీకాంత్, , సహ ప్రముక్ పొలుసాని సంపత్ రావ్, తంగెడ రాజేశ్వర్ రావు ,రూపురెడ్డి అదిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్, కదారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతిలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తానని, పార్టీ ప్రతిష్టతకు కృషిచేస్తానని కందుల శ్రీనివాస్, కూకట్ల నాగరాజు అన్నారు.

## గుంపుల గ్రామంలో వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ రమేష్.

**సూర్య ఓదెల**



ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంపుల గ్రామంలో గురువారం రోజు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహన ధ్రువీకరణ పత్రాలు సరిగా లేని వాహనాలకు జరి మానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధృవీకరణ పత్రాలు , డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, నెంబర్ ప్లేట్ నిబంధన ప్రకారం లేని వాహనదారుల పై కేసులు నమోదు చేస్తామని, దాంతో పాటుగా రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమాన విధిస్తామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వెంట వాహన ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని అన్నారు. రాష్ డ్రైవింగ్, లైసెన్స్ లేనివారికి వాహనాలు ఇవ్వడం నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం మద్యం సేవించి వాహనాలు నడపడం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు.

# అభిప్రాయ సేకరణ చేసి అధ్యక్షుని ఎన్నుకోవాలి

## - మండల అధ్యక్ష పదవిలో ఏక పక్ష నిర్ణయం సరికాదు

## - బీజేపీ మహిళ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూర్య

**సూర్య పెగడపల్లి**

కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేసే అధ్యక్షుని ఎన్నుకోవాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, బతికపల్లి మాజీ ఎంపిటిసి 1 చింత కింది అనసూర్య ప్రకటనలో పేర్కొన్నారు. మండల బీజేపీ అధ్యక్ష పదవి ఎంపికలో పార్టీ కోసం కష్ట పడ్డవారిని విస్మరించి ఏక పక్షంగా ఎంపిక చేయడం సరైన పద్దతి కాదని అనసూర్య మండిపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ మండల అధ్యక్ష పదవికి పార్టీ లో అభిప్రాయ సేకరణ చేసి ఆ నివేదికను జిల్లా కోర్ కమిటీ కి పంపి ఆ తర్వాత త్రిసభ్య కమిటీకి పంపిన తర్వాత అధ్యక్ష పదవిని ప్రకటించాలని కానీ అలాంటి విధానం పాటించకుండా ఒకే ఒక్క నాయకు నికి సమాచారం ఇచ్చి అతనితోనే నామినేషన్ దాఖలు చేసి మండల అధ్యక్షుడిగా ఫైనల్ చేసినట్లు సమాచారం మేరకు, ఈ విషయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు విధి విధానాలను పాటిస్తూ పార్టీ కోసం కష్టపడ్డ కార్య కర్తలను గుర్తిస్తూ ఆశావహుల అందరి నుంచి అభిప్రాయ సేకరణ చేసి అనంతరం అధ్యక్ష పదవి ఎంపిక చేయాలని, ఏక పక్ష నిర్ణయం తీసు కుంటే , మా కార్యాచరణ వేరే విధంగా ఉంటుందని ఆమె హెచ్చరించారు.

## ఎంపి నిధుల ప్రోస్టింగ్ పత్రాలు అందజేత..

**సూర్య మెట్‌పల్లి:-**

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక నిధుల నుండి పట్టణానికి చెందిన ముదిరాజ్ సంఘ భవనానికి రూపాయలు మూడు లక్షల 50 వేలు మంజూరు కాగా ఆ ప్రోస్టింగ్ పత్రాలను బిజెపి నాయకులు గురువారం ముదిరాజ్ సంఘ సభ్యులకు అందజేశారు. ఎంపీ నిధులనుండి నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం అత్యధికంగా నిధులు మంజూరు అయ్యాయని బిజెపి నాయకులు తెలిపారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, ముదిరాజ్ సంఘ అధ్యక్షులు నేమూరి బాలకృష్ణ, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్,కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్,యాదగిరి బాబు, ఉరుమట్ల చరణ్,నరేందర్,ఆడెపు చిన్న గంగారం తోకల గంగ నరసయ్య ,నేమూరి భూమయ్య, లక్ష్మీనారాయణ, రమేష్,తోకల వెంకటేష్,రాజేందర్, తోకల సత్యనారాయణ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

**సూర్య మెట్‌పల్లి:-**

పట్టణ మున్సిపల్ లో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న మారంపల్లి రాజం మరణించగా ఆయన దహన సంస్కారాలకు మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్మికుని మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చైర్ పర్సన్ వెంట బర్ల రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ సానిటరీ జవాన్ ముజీబ్, నిజాం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ ఉన్నారు

# సమస్యల పరిష్కారానికే విద్యుత్ వినియోగదారుల సదస్సు

## - ఫోరం చైర్ పర్సన్ ఎన్. వి. వేణుగోపాల చారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ రైతు వేదికలో ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు గురువారం నిర్వహించారు. వరంగల్ తెలంగాణ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్.వి.వేణుగోపాల చారి అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకే అన్ని ఏరియాలలో ఇలాంటి వినియోగదారుల సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు తీసుకున్నారు. బేగంపేట గ్రామంలోని పలువాడల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని చైర్ పర్సన్ వేణుగోపాల చారికి కాంగ్రెస్ నేత దాసరి శివ వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలోని వీధుల్లో మధ్య స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటుగా అదనపు ట్రాన్స్ ఫార్మర్లు బిగించి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కలవచర్ల గ్రామంలోని స్మశాన వాటిక పైనుండి ఉన్న 11 కెవి విద్యుత్ లైన్ ను తొలగించాలని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి వినతి పత్రం అందించారు. బేగంపేటలో ఇనుప పోల్స్ మార్చలని,రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ లో ఓల్టేజ్ సమస్య తీర్చాలని, లూజ్ వైర్లు, కొత్త స్తంభాలు వేయాలని ఎత్తు స్తంభాలు వేయాలని మాజీ ఎంపీటీసీ మారగొని కరుణ కుమార స్వాములు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ కె రమేష్, ఫైనాన్స్ మెంబర్ చరణ్దాస్, ఇండిపెండెంట్ మెంబెర్ ఎం. రామారావు, పెద్దపల్లి ఎస్.ఈ మాధవ రావు, మంథని డీ.ఈ ప్రభాకర్, ఏడీఈ రామకృష్ణ, ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, లైన్ మెన్ బండారి శివ కుమార్, అస్సిటెంట్ లైన్ మెన్ త్రిప్పిరిశెట్టి రమేష్, ఈశ్వరోజు ప్రభాకర్ వినియోగదారుల సదస్సులో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో మార్కెట్ యార్డు అభివృద్ధి

**- కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ యార్డును మరింత అభివృద్ధి చేస్తామని కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల పై చర్చించి ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదించారు. అక్టోబర్ 24, నవంబర్ 24, డిసెంబరు 24 నెలల్లో ఆదాయ వ్యయముల గురించి చర్చించారు. మార్కెట్ యార్డ్ నందు ఆఫీసు బిల్డింగ్, రెండు కవర్ షెడ్డుల నిర్మాణం, మార్కెట్ కమిటీ వెనుక భాగంలో ప్రహరీ గోడ నిర్మాణం తదితర పనుల నిర్మాణంపై తీర్మానం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంచాలకులకు ప్రతిపాదనలు పంపించడం. పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం, కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్, అదనపు సెక్యూరిటీ గార్డ్ పోస్ట్ నిమిత్తం సంచాలకులకు ప్రతిపాదనలు పంపడం, విజ్ఞాన యాత్ర తదితర అంశాలపై చర్చించి ఏకగ్రీవ తీర్మానాలు చేసినట్లు చైర్మన్ తిరుపతిరెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డును అన్ని విధాల అభివృద్ధిపరిచి రైతులకు అందుబాటులో ఉంచుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, కార్యదర్శి ప్రేమ్ కుమార్,డైరెక్టర్లు కలవేని రాజయ్య, దొమ్మటి రాజయ్య, ఏనగంటి రవి, కదురు మల్లయ్య, చలిగంటి రామచంద్రం,ఎండి అబ్దుల్ రసూల్, దోబిల సంపత్, కోమల మల్లమ్మ, ద్యాగేటి రామచంద్రం, కూనారపు రమేష్,శివనాత్రి కిషోర్, నార్ల విజయమ్మ పాల్గొన్నారు.

## రైతుల పొలాలకు దారి లేకుండా సింగరేణి సంస్థ ఫెన్సింగ్

**- ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన రైతులు, ప్రజా సంఘాల నాయకులు**

**సూర్య, మంథని**



మంథని మండలం బిట్టుపల్లి శివారులో 372సర్వే నంబర్ లోని దాదాపు 250 ఎకరాలు, 47 సర్వే నంబర్ లోని 30 ఎకరాల ప్రభుత్వ భూమిని సింగరేణి సంస్థ తీసుకొని రచ్చపల్లి, అడ్యాల, సిద్దపల్లి, అక్కేపల్లి,గ్రామాలు సింగరేణిలో పోగా భూ నిర్వాసితుల కింద బిట్టుపల్లి శివారులోని భూములను సింగరేణిసంస్థ కొనుగోలు చేసి గ్రామాలకు ఇండ్ల ప్లాట్లు అప్పగించారు. మిగతా ఖాళీ స్థలంలో సింగరేణి సంస్థ చెట్లను,నాటి బార్డర్ వేసి సిమెంటు పోల్లతో పెన్సింగ్ వేస్తున్నారని, క్రింది పొలాలకు వెళ్లడానికి దారి లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సింగరేణి అధికారులను అడగగా మేము కొనుగోలు చేసిన భూముల్లో చుట్టూ ఫెన్సింగ్ వేసుకుంటున్నామని, మీ భూముల దారితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్తున్నారని రైతులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఆర్డీవోకు రైతులు ప్రజాసంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థకు రైతుల భూముల ఇచ్చి రైతులకు దారి లేదు అనడం విడ్డూరమని సింగరేణి సంస్థ ఆలోచించి రైతులకు దారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి అధికారులు రైతు సమస్యలను దృష్టిలో ఉంచుకొని దారి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, రైతులు ముతినేని పోచయ్య, మాధవరావు సతీష్, పసునూటి కనుకయ్య, రాయినేని శివరాంజన్,ఆకుల శ్రీకాంత్, పాల్గొన్నారు.

## మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును సందర్శించిన ఉన్నత స్థాయి అటవీశాఖ అధికారి

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి కాలరీస్‌కి చెందిన రామగుండం ఏరియా-1 పరిధిలోని మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును గురువారం కాళేశ్వరం సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ బి.ప్రభాకర్, పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి సిహెచ్.శివయ్య సందర్శించారు. ముందుగా ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి ప్రభాకర్ కు స్వాగతం పలికారు. అనంతరం పరిహార అటవీ భూమి సుమారు 650 హెక్టార్ల విస్తీర్ణం గల స్థలానికి సంబంధించిన మ్యాపులను పరిశీలించారు. తదుపరి మేడిపల్లి ఉపరితల గనిని సందర్శించి వ్యూ పాయింట్ వద్ద నుండి క్వారీ ఓవర్ బర్డెన్ డంపులపైన పెంచిన అటవీ ఏరియాను పరిశీలించారు. కొత్తగూడెంలో వి.కే ఓసిపి ప్రాజెక్ట్ కోసం మేడిపల్లి ఉపరితల గని వద్ద ప్రతిపాదించిన ఫారెస్ట్ ల్యాండ్ లను పరిశిలించారు. మేడిపల్లి ఉపరితల గని పరిసరాలలో అటవీ ప్రాంతాన్ని ఇంకా ఏ విధంగా విస్తారంగా అభివృద్ధి చేయాలో చర్చించారు. వారి వెంట ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్, ఎస్టేట్ డిజీఎం కుమార స్వామీ, ఏరియా ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఫారెస్ట్ అధికారి కర్ణ, ఎస్టేట్ మేనేజర్ సాంబ శివ రావు, మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వరి పంట సాగుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఎంఏవో జ్యోతి**

**సూర్య, కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని కోనాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి గురువారం వరి పొలాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ వరిలో ప్రస్తుత పరిస్థితులలో చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల జింక్ లోపం ఎక్కువగా ఉందని గమనించారు. జింక్ లోపం నివారణకు గాను జింక్ సల్ఫేట్ 400గ్రాములు, ఒక ఎకరాకు పిచికారి చేయాల్సింది గా స్థానిక రైతులకు సూచించారు. వరి కాండం తొలుచు పురుగు ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా కార్బొఫ్యూరాన్ 3జి 10కేజీలు, లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి 4కేజీలు, ఒక ఎకరానికి వేయాలని సూచించారు. తిర్మలాపూర్ గ్రామంలోని ఆయిల్ పామ్ తోటను సందర్శించి పరిశీలించారు.మార్కెట్ లో ఆయిల్ పామ్ పంట కు మంచి డిమాండ్ ఉన్నదని ప్రత్యామ్నాయ పంటలలో భాగంగా ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గు చూపాలని స్థానిక రైతులను కోరారు.ఈ కార్యక్రమం లో స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డెడ్ బాడీ ఫ్రీజర్ వినియోగంలోకి తీసుకురావాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీకి వితరణగా ఇచ్చిన డెడ్ బాడీ ఫ్రీజర్ గత కొంత కాలంగా చెడిపోయి నిరూపయోగంగా ఉందని, దానిని బాగుంది చేయించి వినియోగంలోకి తీసుక వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో లలితకు గురువారం బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. గతంలో పొన్నం ప్రవీణ్ స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను కమాన్ పూర్ గ్రామ పంచాయతీకి వితరణ చేశారు. ఈ బాక్స్ వినియోగంలోకి తీసుకవచ్చి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉపయోగంలోకి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు తాటికొండ శంకర్, యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, ఏ. ఎం. సీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, నాయకులు తోడేటి రాజీర్, ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

## మట్టి టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని కాల్వ శ్రీరాంపూర్ పొత్క పెల్లికి వెళ్లే రహదారి పనుల కోసం పాండవుల గుట్ట నుండి మట్టి తరలిస్తుండగా గురువారం టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 597 సర్వే నంబర్ గల పాండవుల గుట్ట విచ్చలవిడిగా కబ్జా అవుతూనే ఉందని, అంతేకాకుండా మట్టిని తరలించకపోతుంటే కొందరు ఆ భూమిని కబ్జా చేసి అక్రమంగా దున్నుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందన కరువైందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎస్సై వెంకటేష్ టిప్పర్లు అడ్డుకున్న గ్రామస్తుల వద్దకు వచ్చి ప్రభుత్వ అభివృద్ధి పనులకు మట్టిని తరలించుకపోతున్నారని, మీకు టిప్పర్లను అడ్డుకునే అధికారం ఎక్కడిదని సంబంధిత రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. విచ్చలవిడిగా భూమిని కబ్జా చేస్తున్న, సంబంధిత రెవెన్యూ అధికారులు గాని మైనింగ్ అధికారులకు గాని ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అందుకే అడ్డుకుంటున్నామని ఎస్ఐకి గ్రామస్తులు స్పష్టంగా తెలియజేశారు.

## బొగ్గు అపహరిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ2 ఏరియా ఎల్కలపల్లి గేటు పోచమ్మ గుడి వద్ద సింగరేణి బొగ్గు తస్కరించి పారిపోబుతున్న ట్రాక్టర్ ను గురువారం ఆర్జీ-2 సెక్యూరిటీ సిబ్బంది పట్టుకున్నారు. రైల్వే ట్రాక్ పక్కన బొగ్గు లోడ్ అవుతుందని నమ్మదగిన సమాచారం మేరకు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, షిఫ్ట్ జమేదార్ సంపత్, విజయ్ కుమార్, ఎంటిఎఫ్ గార్డ్స్ వాయిలాల రమేష్, రత్నం దేవదాసు, ఇంటిలిజెన్స్ గార్డు నీలం రవి అక్కడికి వెళ్ళి బొగ్గుతో ఉన్న టిఎస్ 22 టీ-0658 నెంబర్ గల ట్రాక్టర్ ను పట్టుకోవడం జరిగింది. సెక్యూరిటీ సిబ్బందిని చూసి ట్రాక్టర్‌ను వదిలేసి డ్రైవర్, గుర్తు తెలియని వ్యక్తులు పారిపోయారు.బొగ్గు లోడ్‌తో ఉన్న ట్రాక్టరును తీసుకువచ్చి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఆర్జీ-2 జిఎం ఆఫీస్ లో పెట్టించడం జరిగింది. రికవరీ చేసిన బొగ్గును వేమెంటు చేయగా 6 టన్నులుగా ఉంది.దీని విలువ సుమారు రూ.18 వేలు ఉంటుంది.ఈ సంధర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య సెక్యూరిటి సిబ్బందిని అభినందించారు.

## శీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ముక్కోటి ఏకాదశికి సర్వం సిద్ధం

**సూర్య, సిరిసిల్ల టౌన్**

శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నేడు జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదిన సంద ర్భంగా ఉత్తర ద్వారం గుండా స్వామివారి దర్శనానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటే శ్వర స్వామి దేవస్థానంలో నేడు ఉదయం 4 గంటల నుండి ప్రారంభమ య్యే వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.ఈసారి ప్రత్యేకించి దేవస్థానాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. భక్తులు విచ్చేసే ప్రాంతానికి దశావతారాలతో స్వామివారి విగ్రహాలను ఏర్పాటు చేశారు.